



# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 10-11-2019 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 54 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## అయోధ్య భూమి

# హిందువులదే..

- రాజ్యాంగ ధర్మాసనం ఏకతీర్పు
- మసీదు నిర్మాణానికీ స్థలం కేటాయించాలి
- 134 ఏళ్ల వివాదానికి తెర

న్యూఢిల్లీ : అయోధ్యలో వివాదాస్పదంగా మారిన 2.77 ఎకరాల భూమి హిందువులకే చెందుతుందని శనివారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఈ తీర్పు వెలువరించింది. రామ మందిర నిర్మాణం కోసం మూడు నెలల్లో అయోధ్య ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఆదేశించిండంతో పాటుగా... మసీదు నిర్మాణానికి అయోధ్యలోనే సున్నీ వక్ఫ్ బోర్డుకు 5 ఎకరాల స్థలం కేటాయించాలని స్పష్టం చేసింది. దీంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ వివాదానికి తెరపడింది.


**ఈ నేపథ్యంలో శతాబ్దాల నాటి అయోధ్య- బాబ్రీమసీదు వివరాలు..**

*1528*: మొఘల్ చక్రవర్తి బాబర్ కాలంలో సైన్యాధిపతి మీర్ బకి వివాదాస్పద అయోధ్య ప్రాంతంలో బాబ్రీ మసీదు నిర్మించాడనేది వాదన.

*1885* : మహంత్ రఘుబర్‌దాస్ వివాదాస్పద అయోధ్య స్థలంలో పందిరి నిర్మించేందుకు అనుమతించాలని ఫైజాబాద్ కోర్టులో అభ్యర్థన.. కోర్టు తిరస్కరణ.

*1949* : వివాదాస్పద స్థలంలో రాముడి విగ్రహాలు ఏర్పాటు.

*1950* : వివాదాస్పద స్థలంలోని రాముడి విగ్రహారాధనకు అనుమతించాలని గోపాల్ సిమ్లా విశారద్ ఫైజాబాద్ కోర్టులో తరువాయి 2లో..



### రామ భక్తులైనా.. రహీం భక్తులైనా చట్టం ముందు అందరూ సమానులే



అయోధ్య రామజన్మభూమి- బాబ్రీ మసీదు వివాదంలో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు.. చట్టం ముందు అందరూ సమానులే అనే విషయాన్ని మరోసారి నిరూపించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల వాదనలను పూర్తిగా విని... తరువాయి 2లో..

### యావద్భారతం సాధించిన ఘన విజయం ఇది



అయోధ్య భూవివాదంపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు దీనిపై స్పందించారు. అయోధ్య భూవివాదం కేసులో సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు నివ్వడం శుభ తరువాయి 2లో..

### ప్రతి ఒక్కరూ శాంతిసామరస్యాలకు కట్టుబడాలి ఉండాలి



రామజన్మభూమి, బాబ్రీ మసీదు స్థల వివాదంపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పును కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి స్వాగతించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అందరూ ఆమోదించాలని, శాంతిసామరస్యాలను కాపాడాలని తరువాయి 2లో..

### సంయమనం పాటించాలి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదు



అయోధ్యలోని రామ జన్మ భూమి- బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ప్రజలంతా సంయమనం పాటించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అయోధ్యలో నిర్మాణంపై తరువాయి 2లో..

## కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభం

పంజాబ్ : గురునానక్ 550వ జయంతి సందర్భంగా కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. గురునానక్ 550వ జయంతికి ముందుగానే కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇమ్రాన్ ఖాన్ భారతీయుల సంప్రదాయాలను గౌరవించడం మంచి పరిణామం అని మోదీ పేర్కొన్నారు. కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభోత్సవానికి కృషి చేసిన పంజాబ్ ప్రభుత్వం, శిరోమణి గురుద్వార ప్రబంధక్ కమిటీకి కూడా మోదీ ధన్యవాదాలు చెప్పారు. ఈ నెల 12వ తేదీన తరువాయి 2లో..



## తీర్పునిచ్చిన ఐదుగురు

న్యూఢిల్లీ : శతాబ్దాలుగా కొనసాగుతున్న అయోధ్య భూమి హక్కుల వివాదంపై సుప్రీంకోర్టు శనివారం తుది తీర్పు వెలువరించింది. వివాదాస్పద 2.77 ఎకరాల భూమి హిందువులకే చెందుతుందని చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు తరువాయి 2లో..



## ఘనంగా గీతం 'వర్సిటి 10వ స్నాతకోత్సవం

- భుజంగరావు, ఆదినారాయణరావు, కారా మాస్టార్లకు గౌరవ డాక్టరేట్లు
- గాంధీ మార్గం భవిష్యత్తరాలకు ఆచరణ యోగ్యం
- ఖాదీతో రూపొందిన కండువాలతో విద్యార్థుల హాజరు
- మహాత్మా గాంధీ ఆటోబయోగ్రఫీ అందజేత




విశాఖపట్నం: గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం 10వ స్నాతకోత్సవం శనివారం నగర ప్రముఖులు, వివిధ పరిశోధనా సంస్థల నుంచి హాజరైన శాస్త్రవేత్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. స్నాతకోత్సవానికి అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ అనిల్.డి.సహస్రాబుదే ముఖ్య అతిధిగా హాజరై స్నాతకోత్తర ప్రసంగం చేశారు. గీతం ప్రగతిని ప్రశంసించిన ఎఐసిటిఇ ఛైర్మన్ దేశంలోని విశ్వ విద్యాలయాలు పరిశ్రమలతో బలమైన సంబంధాలను నెలకొల్పి కొత్త కోర్సులకు, సిలబస్ మార్పులకు సిద్ధం కావాలని సూచించారు. విశ్వ విద్యాలయాలు భోధన, పరిశోధనతో పాటు నూతన ఆవిష్కరణలకు, విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. తరువాయి 8లో..




## 6వ క్లాస్ వరకే ఆంగ్లమాధ్యమం

### జగన్ కీలక నిర్ణయం

అమరావతి: ఏపీలోని అన్ని ప్రభుత్వ, మండల, జడ్పీ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు ఆంగ్లమాధ్యమం ప్రవేశపెడుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందులో స్వల్ప మార్పులు చేసింది..

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశపెడుతూ ఏపీ ప్రభుత్వం నవంబరు 6న అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. వచ్చే విద్యాసంవత్సరం నుంచే ఈ నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే తొలిదశలో 1 నుంచి 8వ తరగతి వరకు అమలు చేయాలని భావించినప్పటికీ.. ఒకటో తరగతి నుంచి 6వ తరగతి వరకు మాత్రమే ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం (నవంబరు 9) నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం జగన్ ఈ మేరకు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో బోధనకు సరైన వనరులు లేకపోవడంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నవంబరు 14న ప్రారంభంకానునన నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో 'ఇంగ్లిష్' భాషకు సంబంధించి ప్రయోగశాలను ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టం చేశారు.

**ప్రభుత్వం మొదట జారీచేసిన మార్గదర్శకాలు ఇలా . . .**

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ-విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులను ఎప్పటికప్పుడు నియమించేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని పాఠశాలల్లో 1 - 8 తరగతులను ఇంగ్లిష్ మీడియంలోకి మారుస్తున్న నేపథ్యంలో.. అందుకు అవసరమైన ఉపాధ్యాయుల సంఖ్యకు సంబంధించిన ప్రతిపాదనలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు పంపాలి. ఇంగ్లిష్ మీడియంలో బోధించేందుకు వీలుగా ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే.. టీచర్లకు శిక్షణా కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలి. వేసవి సెలవుల్లోనూ శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతాయి. టీచర్లలో ఇంగ్లిష్ మీడియంలో బోధన సామర్థ్యం మెరుగుపడే వరకు సంబంధిత సబ్జెక్టు, ఇతర అంశాలపై వారికి తగిన శిక్షణ ఇవ్వాలి. ఇంగ్లిష్ మీడియం బోధనలో సామర్థ్యం ఉన్న అభ్యర్థులనే తరువాయి 2లో..



## అక్రమాలకు పాల్పడితే సహించేదిలేదు

- ఐసీడీఎస్ అధికారుల పనితీరుపై అసంతృప్తి
- స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత

అనంతపురం: అవినీతి, అక్రమాలకు పాల్పడే అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తప్పవని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత హెచ్చరించారు. శనివారం అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారుల పనితీరుపై మంత్రి వనిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాల్లో అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేదిలేదన్నారు. అంగన్‌వాడీలకు చేరాల్సిన సరుకులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు భారీగా దోపిడీ చేశారని.. సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి వనిత స్పష్టం చేశారు.

# ఆర్ఐఎన్ఎల్ అధిక సాంకేతిక సామర్ధ్యం కల్గివుంది

## - ఉక్కును సందర్శించిన కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్



గాజువాక: ఆర్ఐఎన్ఎల్ విశాఖఉక్కుపరిశ్రమ అధిక సాంకేతిక సామర్ధం కల్గివుందని కేంద్రపెంట్రోలియం, సహజవాయువు,ఉక్కుగనుల శాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్ పేర్కొన్నారు. శనివారం ఉక్కు పరిశ్రమను ఆయన తొలిసారిగా సందర్శించారు. ఆయనకు సంస్థ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. సంస్థ సిఎండి పి.కె.రథ్ నేతృత్వంలో ఉన్నతాధికారులు పాల్గొని సంస్థలోని పలు విభాగాలైన మోడల్‌రూం, బ్లాస్ట్ పర్నేష్-3, స్టీల్ మెల్ట్ షాప్-2, వైర్‌రాడ్ రూం, మొదలైన విభాగాలను మంత్రికి చూపించి వాటి పనితీరును వివరించారు. ప్లాంట్ ఆధునీకీకరణ, విస్తరణ వివరాలను కూడా మంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులనుద్దేశించి మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఒడిసా మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఓఎండిసి) నుంచి ఐరన్ ఓర్ సరఫరా అవుతుందని, ప్రత్యేకధరలకు సరఫరా చేయడానికి ఎంఓఎస్ ప్రయత్నిస్తుందని, దానివలన స్టీల్‌ప్లాం ట్‌కు అధిక లాభం చేకూరుతుందని అన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు ఏర్పాటులో తన వంతు కృషి చేస్తామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ మరింత అభివృద్ధి చెందేవిధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ అభివృద్ధి జరగాలంటే జాయింట్ వెంచర్ అవసరమని అభిప్రాయాన్ని వెల్లడించారు. దేశంలో ఆంధ్రా, ఒడిసా, చత్తీస్‌గడ్ రాష్ట్రాలలో ఉన్న ఉక్కు పరిశ్రమలు కలిపి 85లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తుందన్నారు. 2030నాటికి 2లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం పెరిగేలా కృషి చేస్తామన్నారు. స్టీల్ ప్లాంట్ ఉత్పత్తిలో కార్మికుల కృషి ప్రధానమన్నారు. అనంతరం ఉక్కుడైరెక్టర్ కె.సి.దాస్ యాజమాన్యం తరుపున కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్‌లు కె.సిదాస్, వేణుగోపాలరావు, డి.కె.మహాంతి, కె.కె.ఘోష్, ఎకె సక్సేనా, పి.జె.విజయకర్, సివిఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, సీనియర్ అధికారులు, విశాఖ ఎంపి ఎంవివి సత్యన్నారాయణ, అనకాపల్లి ఎంపి సత్యవతి, స్థానిక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, ఎమ్మెల్సీ మాధవ్, మాజీ ఎంపీ హరిబాబు, యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆదేశాలతో
## తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక స్పందన కార్యక్రమం



నర్సీపట్నంలో స్పందన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్

నర్సీపట్నం : రైతు భరోసా పథకంలో నగదు జమా కాని రైతుల కోసం ప్రభుత్వ ఆదేశాలతో తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ప్రత్యేక స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. తహశీల్దార్ కార్యాలయానికి భారీగా రైతులు పోటెత్తారు. దీనికి రైతు భరోసా డబ్బులు పడని లబ్ధిదారులంతా తమ ఆధార్, బ్యాంక్, పాసు పుస్తకం, రేషన్ కార్డు పట్టుకొని తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. రైతు భరోసా లేని లబ్ధిదారులందరికీ పరిశీలించి వీలైనంత వరకు న్యాయం చేస్తామని తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రాజుల నాయుడు, కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అమెజాన్ యాప్ ద్వారా
# భారత్ గ్యాస్ చెల్లింపులు

విశాఖపట్నం : భారత్ గ్యాస్ సిలెండర్లను అమెజాన్ యాప్ ద్వారా చెల్లింపులు చేసి గ్యాస్ డెలివరీ చేసుకోవచ్చని భారత్‌గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు బ్రహ్మానందరావు ప్రభుదాసులు అన్నారు. ఇసుకతోట పెట్రోల్‌బంకు వెనుక వున్న ప్రతిభా భారత్ గ్యాస్ ఏజెన్సీలో శనివారం ఈ యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ గ్యాస్ మా వినియోగ దారులకు మరిన్న సేవలు అందించే విధంగా ఈ యాప్‌ను అందు బాటులోకి తేవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నగదురహిత లావాదేవీలకు ఎంతగానో ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా గ్యాస్‌వినియోగదారులకు నగదురహిత లావాదేవీలు జరిపేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన వ్యక్తం చేశారు.

అమెజాన్ యాప్‌ద్వారా నగదు రహిత లావాదేవీలు జరిపిన వినియోగదారులకు రూ.40, రూ.50ల వరకు క్యాస్‌బ్యాక్ ఆఫర్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. గ్యాస్ ఏజెన్సీలకు చెందిశ్రీన గ్యాస్ బాయ్స్ ఇంటికి వచ్చినప్పుడు ఈటీసి మిషన్ల ద్వారా పేటిఎం లావాదేవీలు కూడా చేసుకోవచ్చని అన్నారు. దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో ప్రతిభా గ్యాస్ ఏజెన్సీ శ్రీనివాసరావుతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భారత్ గ్యాస్ డీలర్లు పాల్గొన్నారు.

## చెట్టుపల్లి ఇళ్ల మధ్య
# మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో గల 4వ వార్డు పరిధిలో ప్రభుత్వ మద్యం దుకాణం వద్దంటూ జనసేన నాయకుల ఆధ్వర్యంలో మహిళలు శనివారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా జనసేన నియోజక వర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర మాట్లా డుతూ ఇక్కడ మద్యం షాపు వద్దంటూ ధర్నా చేస్తే అక్కడకు వచ్చిన అధికారులు మీకు 15 రోజుల్లో షాపు మారుస్తామని హామీ ఇచ్చా రన్నారు. కానీ నేటకి మార్పు చేయలేదన్నారు. అప్పటి నుండి సుమారుగా వారం రోజుల నుండి షాపు ఎదుట ధర్నా చేస్తున్నా ఇప్పటి వరకు ఏ అధికారి గానీ పట్టించుకోకపోవడం దారుణ మన్నారు.

కావున వెంటనే అక్కడ మద్యం షాపును తొలగించాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఊడి చక్రవర్తి, ఎస్.వర హాలరావు, యర్రా ఈశ్వరరావు, చలపాక కృష్ణ, కోనా సోమేశ్వరి, యర్రా భవానీ, పసుపులేటి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## తీర్పునిచ్చిన ఐదుగురు

సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఆలయ నిర్మాణం కోసం మూడు నెలల్లో అయోధ్య ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అదేసమయంలో మసీదు నిర్మాణానికి అయోధ్యలోనే సున్నీ వక్ఫ్ బోర్డుకు 5 ఎకరాల స్థలం కేటాయించాలని స్పష్టం చేసింది. అత్యంత కీలకమైన రామజన్మభూమి-బాబ్రీమసీదు కేసు తుది విచారణలో భాగమైన రాజ్యంగ ధర్మాసనంలోని న్యాయమూర్తుల వివరాలు మీకోసం..

చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా 2018 అక్టోబర్ నియమితులయ్యారు. అస్సాంకు చెందిన గొగోయ్ ఈశాన్య రాష్ట్రాల నుంచి సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి వ్యక్తిగా రికార్డు సృష్టించారు. గౌహతి హైకోర్టు, పంజాబ్ హరియాణా హైకోర్టులో ఆయన సీజేగా పనిచేశారు. 2012లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఎన్నార్సీ వంటి కేసుల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గొగోయ్ నవంబర్ 17న పదవీ విరమణ చేయనున్నారు.

**జస్టిస్ శరద్ అర్వింద్ బాబ్డే** : సీజేఐ రంజన్ గొగోయ్ రిటైర్‌మెంట్ తర్వాత సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. బాబ్డే సీజేఐగా 18 నెలల పాటు కొనసాగనున్నారు. ఆయన 2000 ఏడాదిలో బాంబే హైకోర్టు అడిషనల్ జడ్జిగా పనిచేశారు. 2002లో మధ్యప్రదేశ్ సీజేగా నియమితులయ్యారు. 2013లో సుప్రీం న్యాయమూర్తిగా వచ్చారు. బాబ్డే మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించారు.

**జస్టిస్ డీవై చంద్రచూడ్** : సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా ఎక్కువ కాలంపాటు పనిచేసిన వైవీ చంద్రచూడ్ తనయుడు. డీవై చంద్రచూడ్ 2016లో సుప్రీం న్యాయమూర్తిగా నియమితులయ్యారు. గతంలో బాంబే హైకోర్టు, అలహాబాద్ హైకోర్టు సీజేగా పనిచేశారు. వ్యభిచార చట్టం మరియు గోప్యత హక్కు వంటి కీలక కేసులో వాదనలు విన్నారు.

**జస్టిస్ అశోక్ భూషణ్** : 1970 నుంచి న్యాయవాద వృత్తిలో ఉన్నారు. అప్పటి నుంచే అయోధ్య వివాదంపై పలు దశల్లో పనిచేశారు. అలహాబాద్ హైకోర్టులో అడ్వకేట్‌గా పనిచేశారు. అదే కోర్టుకు 2001లో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2014లో కేరళ హైకోర్టులో పనిచేశారు. కొన్ని నెలలపాటు కేరళ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2016లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

**జస్టిస్ అబ్దుల్ నజీర్** : 1983లో అడ్వొకేట్‌గా కెరీర్ ప్రారంభించారు. కేరళ హైకోర్టులో 20 ఏళ్ల పాటు సేవలందించారు. 2003లో కేరళ హైకోర్టు అదనపు జడ్జిగా పనిచేశారు. 2004లో పూర్తి స్థాయిలో కేరళ హైకోర్టు సీజేగా బాధ్యతలు చేపట్టారు. 2017లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ట్రిపుల్ తలాక్ వాదనలు విన్న బెంచ్‌లో సభ్యుడు.

## 6వ క్లాస్ వరకే ఆంగ్లమాధ్యమం

భవిష్యత్తులో జరిగే ఉపాధ్యాయ నియామకాల్లో నియమించుకోవాలి. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్లు, డిస్ట్రిక్ట్ ఇంగ్లిష్ సెంటర్లను.. డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్స్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌లుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలి. సంబంధిత ఉపాధ్యాయులు ఇంగ్లిష్ మీడియంలో బోధించడానికి వీలుగా.. వారికి అవసరమైన నైపుణ్యం, అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక శిక్షణ, హ్యాండ్ బుక్స్ రూపకల్పన, ఉత్తమ బోధన పద్ధతుల గురించి వివరించడం, వారికి అవసరమైన మెటీరియల్‌ను రూపొందించే బాధ్యతను స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ)కి అప్పగించింది.

మొదటి పేజీ తరువాయి

## అయోధ్య భూమి హిందువులదే

అప్పీల్. కోర్టు అనుమతి. -రాముడి విగ్రహారాధనకు అనుమతి కొనసాగించాలని, విగ్రహాలను తరలించరాదని రామచంద్ర పరమహంస కోర్టుకు వినతి.

1959 : వివాదదాస్పద స్థలంపై హక్కుల స్వాధీనం కోరుతూ నిర్మోహి అఖారా కోర్టులో పిటిషన్

1961: వివాదదాస్పద స్థలంపై హక్కులు స్వాధీనం కోరుతూ సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డు కోర్టులో పిటిషన్

1986: ఫిబ్రవరి 1 : హిందువులు వివాదాస్పద స్థలంలోని దేవతా విగ్రహాలకు పూజలకు స్థానిక కోర్టు అనుమతి

1989, ఆగస్టు 14 : వివాదాస్పద స్థలంలో యధాతథ స్థితిని కొనసాగించాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశం

1992, డిసెంబర్ 6 : బాబ్రీ మసీదు కూల్చివేత.

1993, ఏప్రిల్ 3 : వివాదాస్పద స్థలాన్ని అధీనంలోకి తీసుకోవడానికి చట్టం తెచ్చిన కేంద్ర ప్రభుత్వం

-కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టులో ఇస్మాయిల్ ఫారుఖీ వంటివారు రిట్ పిటిషన్లు దాఖలు.

-హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న రిట్ పిటీషన్లను విచారించేందుకు సుప్రీంకోర్టు నిర్ణయం.

1994, అక్టోబర్ 24: ఇస్మాయిల్ ఫారుఖీ కేసులో.. మసీదు ఇస్లాంలో భాగం కాదని తేల్చిచెప్పి సుప్రీంకోర్టు

2002 ఏప్రిల్ : వివాదాస్పద స్థలం ఎవరికి చెందుతుంతో తేల్చేందుకు వాదనలు ప్రారంభించిన సుప్రీం కోర్టు

2004, మార్చి 13 : వివాదాస్పద స్థలంలో ఏ మతస్తులు పూజలు, పార్థనలు చేయరాదని సుప్రీంకోర్టు ఆదేశం

2010 సెప్టెంబర్ 30 : వివాదాస్పద భూమిని సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖార, రామ్ లల్లాకు సమానంగా పంచాలని అలహాబాద్ హైకోర్టు తీర్పు.

2011, మే 9 : అలహాబాద్ హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీంకోర్టు

2017 మార్చి 21 : అయోధ్య వివాదాన్ని కోర్టు బయట పరిష్కంచుకోవాలని సూచించిన సీజేఐ జేఎస్ ఖేహర్

2018 సెప్టెంబర్ 27 : ఐదురుగు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి కేసును రిఫర్ చేయడానికి నిరాకరించిన సుప్రీం కోర్టు. ముగ్గురు సభ్యుల బెంచ్‌కు రిఫర్

2019 జనవరి 8 : ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసిన సుప్రీం కోర్టు. సీజేఐ రంజన్ గొగోయ్ నేత్వత్వంలో.. జస్టిస్ ఎస్ఏ బాబ్డే, ఎన్వీ రమణ, యూ.యూ లలిత్, డీవై చంద్రచూడ్ సభ్యులుగా ఏర్పాటు

2019 జనవరి 10 : బెంచ్‌లో కొనసాగేందుకు యూ.యూ.లలిత్ నిరాకరణ. జనవరి 25న కొత్త బెంచ్ ఏర్పాటు. సీజేఐ రంజన్ గొగోయ్ నేత్వత్వంలో.. జస్టిస్ ఎస్ఏ బాబ్డే, డీవై చంద్రచూడ్, అశోక్ భూషణ్, ఎస్ఏ నజీర్‌సభ్యులుగా ఏర్పాటు.

జనవరి 29 : వివాదాస్పద స్థలం చుట్టూ ఉన్న 67 ఎకరాల భూ యజమానుల్ని గుర్తించాలని సుప్రీంకోర్టుని కోరిన కేంద్రం.

ఫిబ్రవరి 26 : మధ్యవర్తిత్వానికి ఓకే చెప్పిన అత్యున్నత న్యాయస్థానం.

మార్చి 8 : సుప్రీంకోర్టు జడ్జి నేత్వత్వంలో ముగ్గురు సభ్యులతో మధ్యవర్తిత్వ కమిటీ ఏర్పాటు. న్యాయవాది శ్రీరామ్ పంచు, ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీ రవిశంకర్ సభ్యులు.

ఆగస్టు 2019 : మధ్యవర్తిత్వ కమిటీతో ప్రయోజనం లేకపోవడంతో అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టు రోజువారీ విచారణను ప్రారంభించింది.

అక్టోబర్ 4 : నవంబర్17 లోపున తుది తీర్పు వెల్లడిస్తామని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం

అక్టోబర్ 16 : వాదనలు ముగించిన అత్యున్నత న్యాయస్థానం.. తీర్పును రిజర్వులో ఉంచింది.

నవంబంర్ 9 : అయోధ్యలోని వివాదాస్పద భూమి (2.77) ఎకరాలు హిందువులకే చెందుతుందని సుప్రీం సంచలన తీర్పు వెలువరించింది. ప్రత్యామ్నాయంగా మసీదు నిర్మాణానికి అయోధ్యలోనే సున్నీవక్ఫ్ బోర్డుకు 5 ఎకరాల స్థలం ఇవ్వాలని ఆదేశించింది. మూడు నెలల్లో అయోధ్య ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. సుప్రీం కోర్టు నిర్ణయాన్ని అన్ని వర్గాలు ఆమోదిస్తున్నట్టు తెలిపాయి. దీంతో 134 ఏళ్ల వివాదానికి తెరపడింది.

### రామ భక్తులైనా.. రహీం భక్తులైనా చట్టం ముందు అందరూ సమానులే

సరైన సమయం తీసుకున్న తర్వాతే చరిత్రాత్మక తీర్పు వెలువడిందన్నారు. దశాబ్దాలుగా నలుగుతున్న సమస్యను సుప్రీంకోర్టు పరిష్కరించిన తీరుతో ప్రజల్లో న్యాయ వ్యవస్థ పట్ల విశ్వాసం మరింత పెరిగిందన్నారు. కీలక తీర్పు వెలువడిన నేపథ్యంలో 130 కోట్ల మంది భారతీయులు సంయమనం పాటించి.. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు... అయోధ్య వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పును ఏ ఒక్కరి విజయంగానో.. మరొకరి పరాజయంగానో భావించరాదు. రామ భక్తులైనా, రహీం భక్తులైనా.. దేశభక్తి భావనను పెంపొందించుకోవాలి. అప్పుడే శాంతి, సౌఖ్యాలు వర్ధిల్లుతాయి. ఇది చరిత్రాత్మక తీర్పు. సహృద్భావ వాతావరణంలో ఈ సమస్య పరిష్కరించబడింది. న్యాయ వ్యవస్థలోని స్వతంత్రత, పారదర్శకత, దూరదృష్టి మరోసారి తేటతెల్లమైంది. చట్టం ముందు అందరూ సమానులే అని తేల్చింది. ఐకమత్యంతో అందరం ముందుకు సాగుతూ జాతి అభివృద్ధిలో.. ప్రతీ భారత పౌరుడి అభివృద్ధికి పాటుపడాలి అని నరేంద్ర మోదీ హిందీ, ఇంగ్లీష్ భాషల్లో వరుస ట్వీట్లు చేశారు. కాగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభవోత్సవంలో పాల్గొన్నారు. ఇక ఉత్తర్రప్రదేశ్‌లోని అయోధ్యలో గల వివాదాస్పద స్థలాన్ని (2.77 ఎకరాలు) రామజన్మ న్యాస్‌కే అప్పగించాలని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అలాగే అయోధ్యలోనే మసీదు నిర్మాణానికి ముస్లింలకు(సున్నీ వక్ఫ్ బోర్డుకు) ప్రత్యామ్నాయంగా ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎన్నికల హామీ అయిన రామమందిర నిర్మాణానికి మార్గం సుగమమైంది.

### యావద్భారతం సాధించిన ఘన విజయం ఇది

పరిణామం. చాలా ఏళ్లుగా కొనసాగుతున్నసమస్యకు పరిష్కారం దొరికింది. ఇది ఏ ఒక్కరి విజయం కాదు. యావద్భారతం సాధించిన ఘన విజయమిది. కేసు విషయంలో గతాన్ని పక్కనపెట్టి ఐకమత్యంగా ముందుకెళ్తూ.. శాంతి, సామరస్యాలతో కూడిన భారత నిర్మాణంలో మనమంతా భాగస్వాములు కావాలి. మన సర్వమానవ సౌభ్రాతృత్వ సిద్ధాంతాన్ని కొనసాగిస్తూ.. మన సంస్కృతి, ఘనమైన వారసత్వాన్ని కాపాడుకునేందుకు లక్ష్యంతో పనిచేయాలి అని అభిప్రాయపడ్డారు. కాగా అత్యంత సున్నితమైన అయోధ్యలోని రామ జన్మభూమి బాబ్రీ మసీదు భూ యాజమాన్య వివాదంపై సర్వోన్నత న్యాయస్థానం శనివారం కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. వివాదాస్పద కట్టడం ఉన్న స్థలం హిందువులదేనని స్పష్టం చేస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు చెప్పింది. 2.77 ఎకరాల స్థలం హిందువులకే చెందుతుందని తేల్చిచెప్పింది.

### ప్రతి ఒక్కరూ శాంతిసామరస్యాలకు కట్టుబడాలి ఉండాలి

ఆయన విజ్ఞప్తి చేశారు. తీర్పు వెలువడిన వెంటనే మీడియాతో గడ్కరి మాట్లాడుతూ, ఒక ప్రజాస్వామ్య దేశంగా ప్రతి ఒక్కరూ కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలని, ప్రతి ఒక్కరూ శాంతిసామరస్యాలకు కట్టుబడి ఉండాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు.


### సంయమనం పాటించాలి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదు

తీర్పునకు కట్టుబడి ఉంటామని ఇరుపక్షాలూ సుప్రీంకోర్టుకు తెలియజేసిన మీదటే.. ఈ కేసులో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో మత సామరస్యానికి భంగం కలిగించేలా, రెచ్చగొట్టేలా ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని అన్ని వర్గాలకూ విజ్ఞప్తి చేశారు. సంయమనం పాటించి శాంతి భద్రతలకు సహకరించాల్సిందిగా కోరారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కాగా ఉత్తర్రప్రదేశ్‌లోని అయోధ్యలో గల వివాదాస్పద స్థలాన్ని (2.77 ఎకరాలు) రామజన్మ న్యాస్‌కే అప్పగించాలని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అదే విధంగా అయోధ్యలోనే మసీదు నిర్మాణానికి ముస్లింలకు(సున్నీ వక్ఫ్ బోర్డుకు) ప్రత్యామ్నాయంగా ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని కోర్టు ఆదేశించింది.

### కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభం

గురునానక్ 550వ జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. సిక్కుల మత గురువు గురు నానక్‌కు చెందిన గురుద్వారా దర్బార్ సాహిబా ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్నది. అయితే ప్రతి రోజూ 5 వేల మంది సిక్కులు ఆ గురుద్వార్ వ వెళ్లేందుకు పాకిస్థాన్ అనుమతి ఇచ్చింది. గురు నానక్ తన చివరి 18 ఏళ్ల జీవితాన్ని గురుద్వారా దర్బార్ సాహిబ్‌లోనే గడిపారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో ఉన్న నరోవల్ జిల్లాలో ఈ గురుద్వారా ఉన్నది. ఇది అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది.

## సూప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం



పెందుర్తిః అయోధ్య రామజన్మ భూమిపై శనివారం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ చరణులు అభిభాషిస్తూ శ్రీరామచంద్ర ప్రభువు ఆశీస్సులు యావత్ భారతావనికి ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. సుప్రీం తీర్పుపై ప్రజలెవ్వరూ ఘర్షణ పడరాదని, ప్రజలంతా సంయమనం పాటించాలని ఉద్ఘాటించారు.



హిందూ ధర్మ ప్రచార యాత్రలో భాగంగా జూబ్లీహిల్స్ జలవిహార్ రామరాజు నివాసంలో ఉన్న విశాఖ శ్రీ శారద పీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు పొందిన సినీ నటులు డాక్టర్ రాజశేఖర్, జీవిత దంపతులు, రాజా రవీంద్ర, రవిప్రకాష్, జయలక్ష్మి, అనితా చౌదరి, కృష్ణ తేజా తదితరులు.

## ‘సుప్రీం’ తీర్పు గౌరవించాల్సిందే

అయోధ్య తీర్పుపై ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం చంద్రబాబును నాయుడు స్పందించారు. ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఏకగ్రీవ తీర్పును అందరం గౌరవించాలని కోరారు.

పరస్పరం శాంతి, సోదరభావం, సంయమనం పాటించేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వస్త్ర ప్రపంచానికే ‘జహాపానా’

- వివాహ వేడుకలకు ప్రత్యేక షోరూం
- ఘనంగా షోరూం ప్రారంభం
- సినీ నటి నభా నటేష్, బిగ్‌బాస్ సీజన్-3 ఫేమ్ అలీ రిజా




విశాఖ సిటీ: ఆశీల్‌మెట్టలోని సంపత్ వినాయక ఆలయం వద్ద జహాపనా మెన్స్ వేర్ షో రూమ్‌ను ఇస్మార్ట్ శంకర్ సినీ నటి నభా నటేష్, బిగ్‌బాస్ సీజన్-3 ఫేమ్ అలీ రిజాలు ఘనంగా ప్రారంభించారు.

అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో షోరూం నెలకొల్పటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. షో రూమ్ మేనేజింగ్ డైక్టర్లు ఇసాక్ బుక్రి, ఇబ్రహీం బ్బులు మాట్లాడుతూ తమ బ్రాంచీలు ఇప్పటి వరకు తెలంగాణ, ఏపీ, బెంగళూరు, తమిళనాడు, పూణే రాష్ట్రాల్లో వస్త్ర వ్యాపార రంగంలో నాణ్యమైన దుస్తులను అందిస్తుందన్నారు. విశాఖలో తమ సంస్థ రెండవ షోరూంను ప్రారంభించిందన్నారు.

ప్రత్యేకించి వివాహ వేడుకలకు డిజైన్ చేసిన దుస్తులను అందించడంలో నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా తయారుచేసి ప్రజలకు అందిస్తున్నామన్నారు. నగర ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో లోపం లేకుండా చూడండి

**- 70 వార్డులలో పర్యటన, పరిశీలన - డెంగ్యూ కేసు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కమిషనర్**

**- పారిశుధ్యాన్ని మరింత మెరుగ్గా నిర్వహించాలి - కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం : పారిశుధ్యాన్ని పిన్ పాయిం ట్ ప్రకారం నిర్వహించాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కోన్నారు. 6వజోన్ చీమాలాపల్లి 70 వార్డులలో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణలో లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. డెంగ్యూ కేసు బాధితుని గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మలేరియా బృందం సర్వయిలెన్స్ నిర్వహించాలని ఆదేశించారు.

గోడలపై మలేరియా బృందాలు వేస్తున్న స్టెన్సిల్స్ ను పరిశీలించి సందర్శన వివరాలు తెలుసుకొన్నారు.

రోడ్డును, కాలువలను సక్రమంగా పరిశుభ్రం చేయడం లేదని స్దానికులు తెలుపగా సత్వరం 70వ వార్డు శానిటరీఇన్‌స్పెక్టర్ పరిశుభ్రపరచాలని ఆదేశించారు. ఇకపై ఇటువంటి బాధ్యతారహిత పనులు చేస్తే కఠినంగా చర్యలుంటాయని హెచ్చరించారు. పర్యటనలో జోనల్ కమిషనం ్ఎస్. వెంకటరమణ , ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మి తులసీ, ఏసిపి భాస్కరబాబు, ఎస్ఈ శ్యాంసన్ రాజు, ఈఈ వెంకటరావు, డీ ఈ మురళీకష్ణ,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జోనల్ సిబ్బంది పాల్గోన్నారు.

# కనువిందు చేసిన నృత్యాలు

### వీఎంఆర్డీఏ బాలల పోటీలకు భారీగా తరలి వచ్చిన విద్యార్థులు



సిరిపురం: వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో శనివారం గురజాడ కళాక్షేత్రంలో నిర్వహించిన బాలల పోటీలలో జానపద, సెమీ క్లాసికల్ నృత్యాలతో విద్యార్థులు కనువిందు చేశారు. పోటా పోటీగా జరిగిన ఈ నృత్యాలలో పలు పాఠశాలలు, నృత్య అకాడమీల నుండి సుమారు వేయి మంది బాలలు తమ ప్రతిభను చూపారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వర రావు కుటుంబసభ్యులతో కలసి ఆద్యంతం వీక్షించారు. బాలల ప్రాంగణం, లో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలకు బాలలు క్యూ కట్టారు. విశాఖ అందాల పై నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో విశాఖ పర్యాటకాన్ని కళ్ళకు కట్టేలా చిత్రలేఖనం చేశారు. సోషల్ మీడియా దాని ప్రభావం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు పెద్ద సంఖ్య లో పిల్లలు పాల్గొన్నారు. రెండు రోజుల్లో నిర్వహించిన ఆరు అంశాల పోటీలలో విజేతలకు నవంబర్ 14న బాలల ప్రాంగణం లో మధ్యాహ్నం 3 గంటల నుండి జరిగే బాలల దినోత్సవ కార్యక్రమంలో అతిధుల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేయడం జరుగుతుందని వీఎంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, విభాగాధికారులు ఎస్.ఈ రామ్మోహన్ రావు, చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరి ప్రసాద్, ప్లానింగ్ అధికారులు తదితరులు హాజరైనారు.



## ఏఎస్ఐ ఇంట్లో చోరీ
## 42 తులాలు, 30 వేలు నగదు అపహరణ



అనకాపల్లి ... ఏఎస్ఐ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణ సిఐ ఎల్ భాస్కరరావు అందించిన వివరిలా ఇలా ఉన్నాయి. స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద నివాసముంటున్న ఏఎస్ఐ కె.శ్రీనువాసరావు శుక్రవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలిసి అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనానికి వెళ్లారు.తిరిగి శుక్రవారం రాత్రి ఇంటికి చేరుకుని లోనికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా ఇంటి వెనుకభాగం నుండి తలుపులు తెరిచి ఉండడం, లోపల పలు సామాన్లు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించి చోరీ జరిగినట్లు గుర్తించిన శ్రీనువాసరావు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. సమాచారం అందుకున్న ఏఎస్ఐ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణ సిఐ ఎల్ భాస్కరరావు అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద నివాసముంటున్న ఏఎస్ఐ కె శ్రీనువాసరావు శుక్రవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలిసి అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనానికి వెళ్లారు. తిరిగి శుక్రవారం రాత్రి ఇంటికి చేరుకుని లోనికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా ఇంటి వెనుక భాగం నుండి తలుపులు తెరిచి ఉండడం, లోపల పలు సామాన్లు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించి చోరీ జరిగినట్లు గుర్తించిన పట్టణ సిఐ భాస్కరరావు, సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగే స్థానికంగా ఉన్న సిసి టివి పుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరంక్లూస్‌టీమ్ అక్కడకు చేరుకుని వివరాలు సేకరణ ప్రారంభించారు. విచారణలో భాగంగా చోరీలో 42 తులాలు బంగారం, 30 తులాలు నగదు అపహరణకు గురైనట్లు తేలిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ భాస్కరరావు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ట్రాక్టర్ సీజ్

అనకాపల్లి... ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు రూరల్ ఎస్సై రామకృష్ణారావు తెలిపారు .

ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మాటూరు గ్రామంలోని క్వారీల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ లేఅవుట్ కట్టేందుకు అక్రమంగా తరలిస్తున్నారు.

అన్న సమాచారం అందడంతో సిబ్బందితో దాడులు నిర్వహించగా మార్టూరు నుండి దిబ్బపాలెం వైపు వెళ్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణారావు తెలిపారు.

## శ్మశాన వాటిక పరిశీలించిన వైసీపీ నాయకులు



అనకాపల్లి .. అనకాపల్లి శారదా నది ఒడ్డున ఉన్న పట్టణ హిందూ శ్మశాన వాటికను శనివారం ఉదయం వైయస్సార్ సీపీ నాయకులు, అభివృద్ధి సంస్థల ప్రతినిధులు సందర్శించారు. శాసనసభ్యులు గుడివాడ అమర్ నాద్ ఆదేశాలు మేరకు వైయస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీ రామరాజు, పలకా రాము,యువజన అధ్యక్షుడు జాజుల రమేష్, వినకోటి రాజా సతీష్,గైపూరి రాజు,తదితరులు శ్మశాన వాటిక సమస్యలను పరిశీలించారు. ఇటీవల శ్మశాన అభివృద్ధికి క ృషి చేస్తున్న బ్రాహ్మణ, క్షత్రియ,వైశ్య సంక్షేమ సంఘ నాయకులతో వారు మాట్లాడారు. సంక్షేమ సంఘం ప్రతినిధులు కె.వి. గౌరీపతి,కేఎల్ ఎం కుమార్, కశీలు,పెనుమత్స క ృష్ణంరాజు, వీరికి సమస్యలు వివరించారు. శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మృత దేహంతో తిరుగు ప్రదేశాన్ని మూడు అడుగులు పెంచాలనీ, దహన సంస్కారాలు వేగవంతంగా జరగడానికి ఉక్కు తో స్టాండ్ ను ఏర్పాటు చేయాలని,ప్రాంగణాన్ని కాపాడలనీ,పచ్చ దనాన్ని కల్పించాలని కోరడం జరిగింది

## వివేకానంద అనాధ వృద్ధాశ్రమంలో..
## భారీగా సేవాకార్యక్రమాలు



విశాఖ సిటీః ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ సతీమణి... సి.హమీదా జన్మదినోత్సవం సందర్భంగా విశాఖ, వనౌన్ ప్రాంతంలో ఉన్న శ్రీ వివేకానంద అనాధ వృద్ధాశ్రమంలో ఆయన భారీగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులందరికీ నూతన వస్త్రాలు అంద జేశారు. ఘనంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్, డాక్టర్ సి.రీమా, మూద్ అహ్మద్, పి.ఆలియా తదితరులు వృదులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వివేకానంద వృద్ధాశ్రమంలో పి.హమీదా జన్మదినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అప్యాయంగా తినిపించారు. వివేకానంద ఆశ్రమ మహిళా సభ్యులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ.. వృద్ధుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందరంగా ఉందన్నారు. వృద్ధాప్యంలోకి చేరుకున్న తల్లితండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని నేటి యువతకు సూచించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, వాసుపల్లి ఉమా దేవీ, పోలవరపు అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు

***- చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న గాజువాక పోలీసులు***



గాజువాక: వివిధ ప్రాంతాలలో చోరీకి పాల్పడిన ముగ్గురు నిందుతులను గాజువాక పోలీసులు అరెస్టుచేసి రిమాండ్ కు తరలించారు. వారి వద్దనుంచి సుమారు16.6గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం గాజువాక పోలీ

స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గాజువాక క్రైం సి.ఐ.సూర్యనారాయణ వెల్లడించిన వివరాల ప్రకారం.....గాజువాక దత్తసాయినగర్ లో నివసిస్తున్న ముందపాక మనోజ్‌కుమార్ ఆగష్టు 14వ తేదీన రాత్రి 8గం.లకు ఇంటికి తలుపులు వేసి నగరంలో జరిగే ఫంక్షన్‌కు వెళ్ళాడు. తిరిగి వచ్చిచూసేసరకి తలుపులు బద్దలు గొట్టి వుండడంతో అనుమానం వచ్చి ఇంట్లో పరిశీలించగా భీరువాలో దాచి ఉంచిన సుమారు రూ. 30వేల నగదు, వెండిబ్రాస్‌లెట్ రెండు బంగారపు చెవిరింగులు, రెండుబంగారపు ఉంగరాలు, తదితర బంగారంతో చేసిన వస్తువులను దొంగిలించినట్లు గుర్తించాడు. దీంతో గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు చోరీకి పాల్పడిన సిరసపల్లి సాయితరుణ్, చీపుళ్ళ పాల్, నల్లూరి సత్యనరసింహామూర్తిలను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్దనున్న సుమారు 16.6బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై వెంకటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ‘హిందూ.. ముస్లిం.. భాయ్‌భాయ్’

అయోధ్య వివాదంపై సుప్రీం కోర్టు తీర్పును ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాగతించారు. ఈ తీర్పు ఏ ఒక్కరి విజయమో..ఓటమో కాదని వ్యాఖ్యానించారు. సర్వోన్నత న్యాయస్ధానం తీర్పు పట్ల అందరూ శాంతి, సంయమనంతో వ్యవహరించాలని కోరారు. అయోధ్య కేసులో తీర్పు జాప్యమైనా తాజా తీర్పును స్వాగతిస్తామని అన్నారు. మసీదు, మందిరం పక్కనే ఉన్నా ఎలాంటి సమస్య ఉండబోదని చెప్పారు.

# విజయభాను సంపాదకీయం

## ఘర్షణలే బలహీనత

ఢిల్లీలో న్యాయవాదులు, పోలీసుల మధ్య ఘర్షణ వృత్తి విలువల పతనానికి, వ్యవస్థల బలహీనతకు అద్దం పడుతున్నది. చట్టానికి పరిరక్షకులుగా వ్యవహరించవలసిన వర్గాలు దిగజారిపోయి ఘర్షణ పడితే, ఇక చట్టబద్ధ పాలనకు అర్థమేముంటుంది! న్యాయస్థాన ప్రాంగణంలోనే మూకరాజ్యం నెలకొనడం తీవ్రంగా పరిగణించలసిన విషయం. సాధారణంగా ఘర్షణలకు చిన్న ఘటన లే కారణంగా కనిపిస్తాయి. కానీ లోతుగా పరిశీలిస్తే వ్యవస్థాగత లోపాలు ఒక చిన్న ఘటన ద్వారా బయటపడ్డాయని అర్థమవుతుంది. ఢిల్లీలోని తీస్ హజారీ న్యాయస్థాన ప్రాంగణంలో శనివారం వాహనాల పార్కింగ్ విషయమై లేదా రెండు వాహనాలు ఢీకొనడం వల్ల పోలీసులకు, న్యాయవాదులకు వివాదం చెలరేగింది. పోలీసులు కొందరు న్యాయవాదులను లాకప్‌లో పడేసి కొట్టారని కూడా అంటున్నారు. ఈ ఘటన రెండువర్గాల ఘర్షణ తీవ్రమైంది. న్యాయవాదులు పోలీసు వాహనాలను దగ్ధం చేశారు. పోలీసుల కాల్పుల్లో ఇద్దరు న్యాయవాదులు గాయపడ్డారు. ఘర్షణలో ఇరువై మంది పోలీసులు గాయపడ్డారు. పలువురు న్యాయవాదులకు కూడా గాయాలయ్యాయి. ఆ తరువాత సోమవారం న్యాయవాదులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఒక పోలీ సు అధికారిపై దాడిచేశారు. ఈ ఘటన పోలీసుల్లో ఆగ్రహాన్ని రగిలించింది. పోలీసులు తమ కుటుంబాలతో సహా తమ అధికారి కార్యాలయం ముందు నిరసనకు దిగారు. న్యాయవాదులు, పోలీసు ల వ్యవహారసరళి సామాన్య ప్రజలకు ఎటువంటి సందేశాన్నిస్తుంది? ఢిల్లీ హైకోర్టు న్యాయస్థాన ప్రాంగణంలో జరిగిన ఘర్షణపై న్యాయవిచారణకు ఆదేశించింది. ఈ గొడవతో సంబంధం ఉన్న ఇద్దరు పోలీసు అధికారులను బదిలీ చేయాలని ఆదేశించింది. ఒక ఏఎస్ఐ సస్పెండ్ కాగా ఒక కానిస్టేబుల్‌పై శాఖాపరమైన చర్య తీసుకుంటున్నారు. ఈ ఘర్షణతో సం బంధం ఉన్న న్యాయవాదులపై పోలీసులు ఎఫ్ఐఆర్ ఆధారంగా ఒత్తిడిలతో కూడిన చర్యలు తీసుకోకూడదని న్యాయస్థానం పేర్కొన్నది. దీంతో న్యాయస్థానం తమపైనే చర్య తీసుకొని న్యాయవాదులను వెనుకేసుకొస్తున్నదనే అభిప్రాయం పోలీసులకు ఏర్పడ్డది. పోలీసులు న్యాయవాదులపై కక్షసాధించే అవకాశం ఉండకూడదనేది న్యాయస్థాన ఉద్దేశమై ఉంటుంది. తాజా ఉదంతంలో పోలీసుల వైపు తప్పున్నట్టయితే న్యాయం పొందడానికి బార్ కౌన్సిల్, న్యాయస్థానం ఉన్నాయి. పైస్థాయి పోలీసు అధికారుల తో కూడా సంప్రదింపులు జరుపవచ్చు. కానీ న్యాయమార్గాన్ని వదిలి కండబలం ప్రదర్శించడమేమిటి? కొన్నేండ్లుగా న్యాయవాదుల వ్యవహారసరళి ఏ మాత్రం గౌరవప్రదంగా, బాధ్యతాయుతంగా లేదు. గతంలో జేఎన్‌యూ విద్యార్థి నాయకుడు కన్నయ్య కుమార్ కోర్టుకు హాజరుకావడానికి వస్తే, కొందరు న్యాయవాదులు అత డి మీద, ఆయనతో పాటు వచ్చిన విద్యార్థులు అధ్యాపకుల మీద, పాత్రికేయుల మీద దాడులు చేశారు. పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. న్యాయ ప్రక్రియపై నమ్మకం పెంచవలసిన వారు న్యాయస్థాన ప్రాంగణంలోనే మూకదాడులకు దిగడమేమిటి? ఈ న్యాయవాదులపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? తాజా ఉదంతంలో పోలీసులతో ఘర్షణను చిత్రీకరిస్తున్న పాత్రికేయులను, సాధారణ పౌరులను కూడా వదలకుండా దాడిచేశారు. న్యాయదేవత కండ్లముందే ఏమిటీ మూకరాజ్యం! న్యాయవాదుల దాడుల పట్ల పోలీసులు వారి కుటుంబాలు నిరసన ప్రదర్శన చేపట్టడం కూడా ఉపేక్షించలేని ఉదంతం. కిందిస్థాయి పోలీసులలో ఎంతోకాలంగా పేరుకుపోయిన అసంతృప్తి ఈ ఘటనతో బయటకువచ్చి ఉంటుంది. ఈ ఒక్క వివాదం చుట్టే తిరుగకుండా, కిందిస్థాయి పోలీసు ల కష్టసుఖాలపై అధ్యయనం జరిపి వారిని సమాధానపరుచాలె. పోలీసు శాఖలో సంస్కరణలు అనగానే రాజకీయజోక్యం లేకుండా అపరిమిత అధికారులు కట్టబెట్టడమనే తప్పుడు సూచనలు చర్చకు వస్తున్నాయి. ఇటీవల నిరసనకు దిగిన పోలీసులు వివాదాస్పద అధికారిణి కిరణ్‌బేడీని అభిమానిస్తూ ఫొటోలు ప్రదర్శించడం ఇదే అప్రజాస్వామిక భావజాలాన్ని సూచిస్తున్నది. తమ చర్యలకు ఎదురు ఉండకూడదని పోలీసులు భావించకూడదు. పోలీసుల్లో జవాబుదారీతనం ఉం డాల్సిందే. పోలీసుల్లో వృత్తి విలువలను, వృత్తి ధర్మాన్ని, ప్రజాస్వామిక భావజాలాన్ని ఎట్లా నూరిపోయాలనేదే ప్రధాన అంశం. పోలీసులు వృత్తి నిబద్ధతను కలిగి ఉంటే ఒత్తిడులు తగ్గిపోతాయి. ప్రజల్లో గౌరవం పెరుగుతుంది. న్యాయవాదుల్లో కూడా వృత్తివిలువలను నెలకొల్పడానికి ఇదే రం గంలోని పెద్దలు పూనుకోవాలె. తీస్ హజారీ ఘర్షణ తదనంతర పరిణామాలు చట్టబద్ధ పాలనకు ఏర్పడిన ప్రమాదాన్ని సూచిస్తున్నది. చట్టాన్ని కాపాడవలసిన వ్యవస్థలు పతనం కావడం ఆందోళనకర పరిణామం. ఈ ఘటనలపై నిష్పాక్షిక దర్యాప్తు, విచారణ జరిపించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలె.

## లోక కళ్యాణం కోసమే చాతుర్మాస్యదీక్ష



విశాఖపట్నం : లోకంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్న లక్ష్యం తోనే తాను రుషికేశ్లో చాతుర్మాస్యదీక్ష నిర్వహించడం జరిగిందని సింహాచలం దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు అన్నారు... శనివారం నగరానికి వచ్చిన శ్రీనివాసాచార్యులుకు విశాఖ విమానాశ్రయంలో వందలాది మంది భక్తులు సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా భక్తులనుద్దేశించి స్వామి అనుగ్రహ బాషన ము చేస్తూ అప్పన్న ... ఆలయంలో ఉప ప్రధాన అర్చకులుగా ఎన్నో ఏళ్ల తరబడి సేవలు అందించడం స్వామివారి కరుణ కటాక్షం తోనే అన్నారు.. సింహాచలం దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాలూరి నరసింగ రావు సింహాచలం ఏ ఈవో వై శ్రీనివాసరావు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి.. గంట్ల శ్రీనుబాబు.. దేవస్థానం ఉద్యోగుల సంఘం పూర్వ అధ్యక్షులు టి.. సూరిబాబు.. అడవివరం కోపరేటివ్ సొసైటీ చైర్మన్ కర్రి స్వామి.. డైరెక్టర్లు గంట్ల కిరణ్ బాబు..రాజనాల సత్తిబాబు.. గుని శెట్టి శ్రీనివాసరావు..మజ్జి సూరిబాబు కోరాడ ఈ శ్వరరావు గేదెలు మురళీకృష్ణ, వైయస్సార్ సిపి నాయకులు కర్రి సత్తిబాబు దొంతల సంతోష.. భాజపా నాయకులు బంటుపల్లి మహేష్.. చాకి రేవుకొండ కాలనీ అధ్యక్షుడు సిరిపురపు కృష్ణ...దేవస్థానం ఉద్యోగులు సుంకర తాతాజీ భీమవరపు అప్పారావు, నాయుడు.. నాగ సూర్య రావు గొడవర్తి ప్రసాద్.. బున్నీ వందలాది మంది భక్తులు పాల్గొన్నారు,, ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులును భక్తులు ఘనంగా సత్కరించారుజ.. తదుపరి భక్తులందరికీ కూడా ప్రసాదాలు శ్రీనివాసరావు స్వామి చేతుల మీదుగా అందజేశారు..

# గెలుపు, ఓటములు సహజం

### - ఒక్కోసారి విజయం ఒక్కొక్కరిని వరిస్తుంది - రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖామంత్రి కురసాల కన్నబాబు



కాకినాడ : గెలుపోటములు దైవాధీనములు. విజయం ఒక్కోసారి ఒక్కొక్కరిని వరిస్తుందని, ఉత్సాహంతో ముందుకు సాగినపుడే విజయాన్ని సాధించవచ్చని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖామంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. శనివారంనాడు కాకినాడ ఆర్.యం.సి. క్రీడా మైదానంలో డా. ఎన్.టి.ఆర్. యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డా. ఎన్.టి.ఆర్.యుహెచ్.ఎస్. 23వ ఇంటర్ కాలేజ్స్ గేమ్స్ మీట్ ఫర్ ది మెన్స్ 2019-20 డైమండ్ జూబ్లీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ ఈ నెల 9 నుండి 12 వరకు జరిగే ఈ గేమ్స్ లో వైద్య విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొనాలన్నారు. విజయం వరించాలనే ఉద్దేశ్యంతో మీరందరూ ఇక్కడకు రావడం వారి గెలుపునకు నాంది అని మంత్రి విద్యార్థులను ప్రోత్సహించారు. క్రీడాకారులకు గెలవడం ఎంత కిక్ ఇస్తుందో ఓడిపోవడం అంతే పట్టుదలను ఇస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 45 వైద్య కళాశాలలుండగా 35 కళాశాలల్లో ఈ గేమ్స్ లో పాల్గొనడానికి వచ్చారని గెలవాలనే తపన వీరిని ఇక్కడ వరకు తీసుకువచ్చిందన్నారు. ఇక్కడ పాల్గొనడం వరకే పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో పాల్గొని అనేక విజయాలు సాధించాలన్నారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించే క్రమశిక్షణ వారిలో ఉందని, మంత్రి కన్నబాబు తెలిపారు. కృషి, పట్టుదల ఉంటే ఎటువంటి కష్టతరమైన పరిస్థితులనైనా ఎదురించి నిలిస్తే విజయం అదే వరిస్తుందన్నారు. వైద్యులు రోగులను పరీక్షించడం తో పాటు సమాజాన్ని పరీక్షించాలని, సామాజిక బాధ్యత ఉండాలని, భవిష్యత్తులో పెద్ద డాక్టర్లు కాగలరన్నారు. విజయాలు ఒకే వ్యక్తి వద్ద ఆగిపోవని, అవి అందర్ని వరిస్తాయన్నారు. రాష్ట్రంలో క్రీడా రంగాన్ని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రివర్యులు పాడేరు లో గిరిజన కళాశాలను, ఏలూరులో వైద్య కళాశాలల ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు. అదే విధంగా వైద్యులు సంఖ్య పెంచడానికి చర్యలతో పాటు వచ్చే రెండు సంవత్సరాల్లో ఆసుపత్రుల రూపు రేఖలు కార్పొరేట్ కు ధీటుగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు చపట్టనుందన్నారు. అరోగ్య శ్రీ పరిధిలోకి వెయ్యి నుండి 2 వేల వ్యాధులను తీసుకురావడం జరిగిందని, అలాగే ఇతర రాష్ట్రాలలో కూడా వైద్య సేవలు అమలు చేసారన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం , రైతు భరోసాతో పాటు క్రీడా రంగాన్ని కూడా ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత మాట్లాడుతూ క్రీడలు ఆడడం ద్వారా క్రీడాకారులకు మాత్రమే గుర్తింపు కాదని, ప్రపంచంలో దేశానికి గుర్తింపు వస్తుందని, రంగరాయ వైద్య కళాశాల 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం మంచి విషయమన్నారు. ఇప్పటి వరకూ కాకినాడ పోర్టు సిటీ గానే అందరికీ తెలుసని, ఇటువంటి క్రీడలు నిర్వహించడం ద్వారా స్పోర్ట్స్ సిటీగా కూడా పేరు వస్తుందన్నారు. ఆటలు అనేవి ప్రతీ వ్యక్తికీ చాలా అవసరమని, ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ప్రాముఖ్యతనిస్తున్నారని, మారు మూల గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు యంపీ వంగా గీత తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిజిహెచ్ సూపరింటెండెంట్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ చారిత్రాత్మకంగా పర్యాటక పరంగా తూర్పు గోదావరి జిల్లాకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. కోరంగి అభయరణ్యాలు, మడ అడవులు , పంచా రామాలు, పిఠాపురం రాజు కోటలు, సముద్ర తీరంతో పర్యాటక ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయన్నారు. ఇక్కడకు వచ్చిన వైద్య విద్యార్థులందరూ అటలాడడమే కాకుండా, ఇక్కడ ఉన్న దర్శనియ ప్రదేశాలు కూడా సందర్శించాలన్నారు. రంగరాయ వైద్య కళాశాల ద్వారా ఇప్పటి వరకు చాలా టోర్నమెంట్స్ నిర్వహించడం జరిగిందన్నారు. రంగరాయ ఐపిఎల్ టోర్నమెంట్ కు చాలా పేరు వచ్చిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం మంత్రి కన్నబాబు గేమ్స్ మీట్ ను ప్రారంభించారు. తదుపరి వ్యవసాయ శాఖా మంత్రి కన్నబాబు, కాకినాడ యం.పి. వంగా గీత, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రాఘవేంద్రరావు, ఆర్.యం.సి. ప్రిన్సిపల్ కె.బాబ్జీ, వైస్ ప్రిన్సిపల్ డా. సౌభాగ్యలక్ష్మి, తదితరులు బెలూన్లు ఎగురువేసి, పావురాలను గాల్లోకి విడిచిపెట్టారు. అనంతరం మంత్రి తదితరులు క్రీడా జ్యోతిని వెలిగించారు.

వైద్య విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్ ఆహుతులను ఆకర్షించాయి. డా. శ్రీకాంత్ క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. చివరగా మలేషియాలో జరిగిన అంతర్జాతీయ వ్యాయామ విద్య సమినార్ కు హాజరైన రంగరాయ ఫిజికల్ సెక్రటరీ స్పర్జన్ రాజును జిల్లా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంత్రి తదితరులు దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి, కృష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు.

### రైతు భరోసా పథకంపై వచ్చిన వినతులపై

## సత్వర చర్యలు తీసుకుంటాం

### రెవిన్యూ డివిజినల్ అధికారి ఎం.వి.రమణ

శ్రీకాకుళం: రైతుభరోసాపై వచ్చిన వినతులను సంబంధిత అధికారులకు పంపి వెంటనే పరిష్కరిస్తామని రెవిన్యూ డివిజనల్ అదికారి ఎం.వి. రమణ తెలిపారు. శనివారం కలెక్టరు కార్యాలయం స్పందన భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో ఆయన రైతుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లాలో వివిధ ప్రాంతాలనుండి వచ్చిన రైతులు ఈ కార్యక్రమంలో తమ వినతులను అందజేసారు. బూర్జమండంలం గంగంపేట గ్రామానికి చెందిన ఎస్. సూర్యనారాయణ తన భూమి వివరాలు అన్నీ పొందుపరచి ఉన్నప్పటికి తనకు రైతు భరోసా డబ్బులురాలేదని, డబ్బులు వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎచ్చెర్ల మండలం బి.కోడూరు గ్రామం నుండి మాడుగుల వెంకటలక్ష్మి తనకు రైతు భరోసా డబ్బులు జమ కాలేదని, జమ అయ్యేట్లు చూడాలని పిర్యాదు చేసారు.ఎచ్చెర్ల మండలం డి.కోడూరు గ్రామానికి చెందిన ఎం .వి.రమణ మూర్తి తన భూమి రికార్డు వివరాలు సక్రమంగా ఉన్నప్పటికిరైతు భరోసా రాలేదని పిర్యాదు చేసారు. జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామం నుండి తుమ్మ రామారావు తనకు పట్టా నంబరు 107 ప్రకారం ఎ.2.75 సెంట్ల భూమి కలదనిరైతు భరోసారాలేదని పిర్యాదు చేసారు. శ్రీకాకుళం మండలం నుండి రాగోలు చెందిన బోకూరు చిన్నమ్మడు తన భర్త మరణించారని, వారి పేరున భూమి కలదని కావునరైతు భరోసా తనకు వర్తింపచేయాలని కోరారు.సావరకోట మండలం అలుగు గ్రామానికి చెందిన గొల్లంగి లత్సయ్య తనకు ఎ.o.29 సెంట్లు భూమి కలదనిరెతు భరోసాయిప్పించాలని కోరారు. పొందూరు మండలం రంగనాథపేట గ్రామానికి చెందిన పాతిన కాళిదాసు తనకు భూమి కలదని వివరాలు సంబంధిత అధికారులకు అందజేసానని, రైతు భరోసా పథకం వర్తించజేయాలని కోరారు. పొందూరు మండలం పెనుబర్తి గ్రామంనకు చెందిన బూర రామారావు, కూన రాజ్ కుమార్ తమకు భూమి కలదని కానిరైతుభరోసా సొమ్ములు జమ కాలేదని సమస్యపరిష్కరించాలని కోరారు. ఇంకను అనేకమంది రైతులు తమ పిర్యాదులను అధికారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి. రాజేశ్వరరావు, వ్యవసాయశాఖాధికారి రమణ రైతుల నుండి వినతులు స్వీకరించారు.

## 94వ స్వచ్ఛ బ్రాండిక్స్



అచ్యుతాపురం : బ్రాండిక్స్ భారత బాగస్వామి ఆద్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ బ్రాండిక్స్
కార్యక్రమంలో బాగంగా శనివారం బ్రాండిక్స్ హౌస్ కీపింగ్ స్టాఫ్ మెయిన్ గేట్ నుండి కిలోమీటర్ దూరం వరకు పరిసర ప్రాంతంలో చెత్తను ,పిచ్చి మొక్కలను తొలగించినట్లు ప్రతినిధులు తెలిపారు .

## వర్సిటీ ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపు

### ఉద్యోగుల సంక్షేమానికి వర్సిటీ కృషిచేస్తోంది - అందరి సంతోషం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### వీసీ ఆచార్య పి.వి.జి .డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న 28 రోజుల ఉద్యోగులకు టైంస్కేల్‌ను వర్తింప చేస్తూ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ శనివారం సాయంత్రం ఉద్యోగులు టైంస్కేల్ విధానం వర్తింప చేస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం సంక్లిష్ట ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా స్వీకరించా మన్నారు. ఉద్యోగులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో వర్సిటీలో వ్యయ నియంత్రణ చేయడం జరిగిందన్నారు. వర్సిటీలో గత 4 నెలల కాలంలో ఓ.టిలను నియంత్రించి రూ 70 లక్షల రూపాయల వరకు నిధులు ఆదాచేయడం జరిగిందన్నారు. వీటిని ఉద్యోగులకు వేతనాలుగా ఇచ్చే అవకాశం లభించిందన్నారు.

విజయసాయిరెడ్డి ఇచ్చిన మాట ఆచరణలో చూపాము...

గత ప్రభుత్వ హాయంలో వర్సిటీ ఉద్యోగులు టైం స్కేల్ వర్తింప చేయమని అనేక ఆందోళనలు చేసిన విషయం అదరికీ తెలిసిందే. ఉద్యోగులకు బాసటగా నిలుస్తూ, నాడు రాస్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన మాటను ఈ రోజు అమలు చేయడం జరిగింది. ఉద్యోగులకు మేలు చేస్తామని ఆయన ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింప చేయడం సాధ్యపడింది.

ముఖ్యమంత్రి బాటలో....

రాష్ట్ర ప్రజల కష్టాలను చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి నేడు తక్కువ సమయంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తి సంతోషంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పరితపిస్తూ, పనిచేస్తున్నారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అదే తరహాలో ఉద్యోగుల సంక్షేమానికి ఉపయుక్తంగా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఇటువంటి నిర్ణయాలు తీసుకుని, అమలు చేయడం సాధ్యపడుతుందన్నారు.

ఆదా మంత్రం....

వర్సిటీలో అనవసర ఖర్చును నియంత్రించే దిశగా తొలి ప్రయత్నం ప్రారంభమైందన్నారు. దీనిని ముందుగా తాము ఆచరణలో చూపామన్నారు. ఇతర ప్రాంతాలకు అధికారిక విధులలో హాజరయ్యే సమయంలో సాధారణ హొటల్‌లో బస చేయడం, కేవలం ఓలా, ఉబర్ వంటి వాహనాలకు వినియోగించడం జరుగుతోందన్నారు. దీని వలన స్టార్ హొటళ్లలో బసలు మానివేయడం, అనవసరంగా టాక్సీల రూపంలో వేల రూపాయలు చెల్లించాల్సిన అవసరం వర్సిటీకి తప్పిందన్నారు. మార్పును ముందుగా మన నుంచి ప్రారంభం కావాలని విశ్వశిస్తూ తాము ఆచరణలో చూపడం జరిగిందన్నారు.

క్రమశిక్షణతో పనిచేయండి...

వర్సిటీ మీ సేవలను గుర్తించి నేడు టైం స్కేల్ వర్తింప చేసిందన్నారు. వర్సిటీకి రుణపడి ఉండాలని, వర్సిటీని పరిరక్షిస్తూ, మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు.

విద్యార్థుల కోసమే వర్సిటీ పనిచేస్తుందని, వీరి సంక్షేమానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణకు వర్సిటీలో అధిక ప్రాధాన్య ఇస్తామని, ఉద్యోగులు తమ సేవలతో ఆదర్శం గా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

### బాబ్రీ అంతర్గత నిర్మాణం

## ఇస్లామిక్ శైలిలో లేదు

న్యూఢిల్లీ: బాబ్రీ నిర్మాణంపై సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబ్రీ అంతర్గత నిర్మాణం ఇస్లామిక్ శైలిలో లేదని వ్యాఖ్యానించారు. నిర్మోహి అఖాడా వాదనను కోర్టు తోసిపుచ్చింది. సున్నీ వక్ఫ్ బోర్డు తరుచూ మాటమార్చిందన్నారు. మసీదు కింద 12వ శతాబ్దం నాటి భారీ పురాతన కట్టడ ఆనవాళ్లు ఉన్నాయన్న ఏఎస్ఐ వాదనలను తోసిపుచ్చలేమని తెలిపారు. అయితే అది రామాలయమని ఏఎస్ఐ ఆధారాలు చూపలేదన్నారు. మొగల్ చక్రవర్తి బాబర్ దగ్గర పని చేసిన సైనికాధికారులు మసీదు ను నిర్మించారని అన్నారు. ఈ నిర్మాణ తేదీపై స్పష్టత లేదని, విగ్రహాలు మాత్రం 1949లో ఏర్పాటు చేశారని సీజేఐ అన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**IN THE COURT OF THE HON'BLE JUDGE; ADDITIONAL FAMILY COURT AT VISAKHAPATNAM**
**O.P.1517/2009**

**Between:**
**1. Gojji Saraswathi (Died) ...Petitioner**
**2. Gojji Gowri Sankar ...Petitioner**
**And**
**Divisional Railway Manager,**
**East Coast Railways, Khurda Road & 06 others ...Respondents**

**NOTICE**

**To**
**Gojji Venkata Ramana Murthy** S/o Late G.Veera Swamy, Hindu, aged about 48 years, R/at Door No.12-185, Lakshmi Nagar, Gopalapatnam, Visakhapatnam. **(7th Respondent)**

Please take notice that the above named petitioners have instituted the above case against you as 7th respondent and the same is stands posted to **13-11-2019** for your appearance. As such, you shall appear on **13-11-2019 at 10-30 a.m.** before the Hon'ble Judge, Additional Family Court at Visakhapatnam either in person or through an advocate without fail. Else the matter will be determined in your absence by ex-parting you.

Visakhapatnam,
24-10-2019

**G.Satya Srinivasa Rao,**
**Smt. B.P. Kumari**
**Smt. V.Roja Reddy**
**Advocates,**
**Visakhapatnam.**
**Cell No: 9948833562/9494364567**

**IN THE HONOURABLE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S. 573/2018**

**Between:**
**Sivaji Buddha Raju ...Plaintiff**
**And:**
**Ch.Surya Prakash Raju ... Defendent**

**NOTICE**

**To**
**Defendent :**
**Ch.Surya Prakash Raju,**
**S/o.Janardhan Raju, C/o.Ranganaikulu,**
**D.No.6/1/691,**
**Kovur Nagar,**
**Ananthapuram - 515 004.**

Please take notice that the above named Petitioner/Plaintiff has instituted the above case against you for Recovery of the suit amount and the same stands posted to **18/11/2019** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**M/s. Tatavarthy Law Chambers**
**Advocates**
**Visakhapatnam.**
**Phone No: 0891-2755164**

## వడ్డాది కళాశాల విద్యార్థినికి ప్రతిభ అవార్డు

చీడికాడ : వడ్డాది ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థిని దర్మిశెట్టి హేమ ప్రతిభ అవార్డుకు ఎంపికైంది. ఇక్కడ హెచ్ఈసీ చదివిన హేమ ఈ ఏడాది ఇంటర్‌లో 842 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుల జాబితాలో హేమకు చోటు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ భరత్‌శ్రీ అన్నారు.

## ఈ నెల 12న రాధాకృష్ణుల మహోత్సవములు

చీడికాడ : ఈనెల 12వతేదీన విశాఖలో నిర్వహిస్తున్న రాధాకృష్ణుల మహోత్సవములు, పాలు, పెరుగు, యదువేళాకు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్‌ను ఆహ్వానించినట్లు జిల్లా యాదవ యువజన సంఘం అధ్యక్షుడు గొలగాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వైసీపీ యూత్ రాష్ట్ర యాదవ్ సంఘ ప్రతినిధులు హరీష్‌కుమార్ యాదవ్, రూప్‌కుమార్ యాదవ్‌ల ఆధ్వర్యంలో అమరావతిలో మంత్రిని కలిసి రాధాకృష్ణుల మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరింపజేసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు, రాధాకృష్ణుల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి ఈ ఉత్సవాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## క్షీరసాగరంలో లక్ష్మీనారాయణులు దర్శనం



మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డు పరిధి కొమ్మాది అన్నం రాజు నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అష్టలక్ష్మి ఆలయం లో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా క్షీరాబ్ది ద్వాదశి మహా పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీధర్ స్వామీజీ ఆధ్వర్యంలో 108 మంది దంపతులచే, 108 కలశాలతో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామికి విశేష అభిషేకం నిర్వహించారు అనంతరం లక్ష్మీనారాయణలను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, వేలాది మంది భక్తులు గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు.

## ముసిడిపల్లి అంబేద్కర్ కాలనీలో అపారిశుద్ధ్యం



దేవరాపల్లి : మండలంలోని ముసిడిపల్లి పంచాయతీ అంబేద్కర్ కాలనీ లో ఆపారిశుద్ధ్యం పీడిస్తుంది. ఈ కాలనీలో డ్రైనేజీలు మెరుగుపరచుకోవడంతో దోమల బెడద అధికంగా ఉందని కాలనీకి ఆనుకొని ఉన్న నేల బావి చుట్టు మురికినీరు నిల్వ ఉండి పోవడంతో పాటు కాలనీ కాలనీ గూండ దారి మళ్లించడంతో చాలా అవస్థలు పడుతున్నామని అంబేద్కర్ యూత్ సభ్యులు ఐ.వి.నాయుడు, ఎల్. ఏసుబాబు, ఐ. నాయుడు వెంకట్రావు, జి.అచ్చిబాబు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాలనీకి ఇరువైపులా పిచ్చి తుప్పలు పెరిగిపోవడంతో కాలంలో వీధిలైట్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ఎన్నిమార్లు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారికి తెలియ చేసినప్పటికీ పట్టించుకోలేదని వారు పేర్కొన్నారు.

## వెలుగు వీఓఏల ఆందోళన

ఎస్.రాయవరం : వెలుగు వీఓఏల కాల పరిమితి సర్క్యులర్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, ప్రస్తుతం పనిచేస్తున్న వారినే కొనసాగించాలని కోరుతూ సీఐటియూ ఆధ్వర్యంలో వీఓఏలంతా పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటిముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటియూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ సంఘం అభివృద్ధికి ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీఓఏల ఉద్యోగాలు తొలగించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర వేతనాలు పెంచాలని వినతిపత్రం ఇస్తే రూ.10వేలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ ప్రకటించిన వేతనాన్ని చెల్లించేందుకు జీవో విడుదల చేసి వీఓఏలకు న్యాయం చేయాలని కోరారు.

## బోటు తయారీ కేంద్రాన్ని తరలించాలని వినతి

ఎస్.రాయవరం : మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో ఇంటి పరిసరాల్లో ఉన్న బోటు తయారీ కేంద్రాన్ని మరొక చోటుకు తరలించాలని పిక్కి అప్పలనర్సయ్య, మసేనమ్మ డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కు విన్నవించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి బోటు తయారీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోటు తయారీ కోసం ఉపయోగించే కెమికల్స్ వల్ల వ్యాధులు ప్రభలుతున్నాయిన, బోటు తయారీ కేంద్రం మరోక చోటుకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## అప్పన్నను దర్శించుకున్న ఢిల్లీ హైకోర్టు జడ్జి సంగీత



సింహాచలం : సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహాలక్ష్మీ నారసింహ స్వామివారిని ఢిల్లీ హై కోర్టు జడ్జి సంగీత శనివారంనాడు దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం.వెంకటేశ్వర రావు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలకగా అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసు కోగా స్వామి వారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహయ కార్య నిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదలు అందజేశారు.

## అప్పన్నకు 35 కేజీల బిందె బహుకరణ



సింహాచలం : సింహగిరి సింహాద్రి నాథుని కి విశాఖ ప్రాంతానికి చెందిన అప్పన్న భక్తులు శ్రీకృష్ణకుమార్ అలివేలు మంగ తాయారులు 35 కేజీల బరువు గల రెండు ఇత్తడి బిందెలును స్వామికి బహూకరించారు. ఈ బిందెలను శనివారం నాడు ఆలయ ఏ ఈ ఓ పులి రామారావు గారు మరియు అర్చక స్వాములు కు అందజేశారు అనంతరం దేవస్థానం అధికారులు స్వామి దర్శనం కల్పించి ప్రసాదం అందజేశారు.

## ఏపిటిఎఫ్ సభ్యత్వ నమోదు

కోటవురట్ల : మండలంలోని పలు పాఠశాలల్లో ఏపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు సూరిశెట్టి లచ్చబాబు, కార్యదర్శి ఎస్.సంగీత్‌రాజ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా టీచర్స్ సమస్యలను తెలుసుకొని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, రాష్ట్ర, జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకువెళ్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ సత్యాడ దాసు, రాము, ఎం.కృష్ణప్రసాద్, సాంబ, బి.తాంబి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాల్‌బాట్మింటన్ పోటీలకు ప్రతిభ విద్యార్థి ఎంపిక



సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక ప్రతిభ విద్యాలయం విద్యార్థి రాష్ట్ర స్థాయి బాల్ బాట్మింటన్ పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ అన్సీ జోసఫ్ శనివారం విలేఖర్లకు తెలిపారు. విశాఖజిల్లా జి.మాడుగులలో ఈ నెల 8వ తేదీన జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ - 17 బాల్ బాట్మింటన్ సెలక్షన్ విభాగంలో రాష్ట్ర స్థాయికి స్థానిక సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థి కొటాన రేవతి ఎంపికయినట్లు తెలిపారు. ఎంపికయిన విద్యార్థి వచ్చే నెల డిశంబర్‌లో జి.మాడుగులలో జరిగే రాష్ట్ర స్థాయి అండర్ -17 బాల్,బాట్మింటన్ పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ అన్సీ జోసెఫ్, కొటాన రేవతిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.శరత్, కనకమహాలక్ష్మి, డ్రిల్ మాష్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో అంగరంగ వైభవంగా అంబలంపూజ



పరవాడ : మండల కేంద్రమైన పరవాడ బొంకులదిబ్బవీధిలో గల పైల వెంకటరావు (కాయగూరలు) ఆధ్వర్యంలో శుక్రవారము అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి అంబలం పూజ నిర్వహించారు. చుట్టు ప్రక్కల పీఠంలోగల స్వాములు అందరూ ఈ పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు. స్థానిక శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్, వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైసిపి మండలపార్టీ ప్రెసిడెంట్ సిర పురపు అప్పలనాయుడు, విద్యార్థి విభాగం కార్యదర్శి గెడ్డం ఉమ, పైల హరేష్, బండారురామారావు తదితరులు ఈ అంబలం పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరము పూజలో పాల్గొన్న భక్తులు అందరూ స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పైల జూనియర్ అప్పలనాయుడు, ఎం.ప్రసాద్, పైల నరేష్, సిరపురపు రాజేష్, రెడ్డినాగేశ్వరావు మరియు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద అనాథ వృద్ధాశ్రమంలో భారీగా సేవాకార్యక్రమాలు

**ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ చేతుల మీదుగా వృద్ధులకు నూతన వస్త్రాలు అందజేత**



విశాఖపట్నం : ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ పతీమణి సి.హమీదా జన్మదినోత్సవం సందర్భంగా విశాఖ, వనౌన్ ప్రాంతంలో ఉన్న... శ్రీవివేకానంద అనాథ వృద్ధాశ్రమంలో.. ఆయన భారీగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆశ్రమంలో... ఆశ్రయం పొందుతున్న వృద్ధులందరికీ నూతన వస్త్రాలు అంద జేశారు. ఘనంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్, డాక్టర్ సి.రీమా, మూద్ అహ్మద్, పి.ఆలియా తదితరులు వృద్ధులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వివేకానంద వృద్ధాశ్రమంలో... పి.హమీదా జన్మదినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అప్యాయంగా తినిపించారు. వివేకానంద ఆశ్రమ మహిళా సభ్యులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ.. వృద్ధుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందరంగా ఉందన్నారు. వృద్ధాప్యంలోకి చేరుకున్న తల్లితండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని నేటి యువతకు సూచించారు. కార్య క్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, వాసుపల్లి ఉమాదేవీ, పోలవరపు అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ సమస్యలు పరిష్కరించాలి



మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డ్ పరిధి పీఎం పాలెం ఎస్సీ ఎస్టీ అశోక్ నగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కొత్త కార్యవర్గం కోరారు, శనివారం కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అధ్యక్షుడు రాజేశ్వర రావు మాట్లాడుతూ కాలనీ ప్రారంభించి 20 ఏళ్లు గడుస్తున్నా మౌలిక వసతులు కల్పించలేదని డ్రైన్లు పూడికలు, వీధి దీపాలు వంటివి అధికారులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం కార్యదర్శి మోహనరావు మాట్లాడుతూ చాలా కాలంగా అధికారులకు కాలనీ సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చినా ఇప్పటికీ సమ స్యలు పరిష్కారం కాలేదన్నారు అలాగే పిపిపి నిధులతో పార్కుని అభివృద్ధి చేయి తల పెట్టామని దానికి కాలనీ వాసులందరూ సహ కారాలు అందించాలని ఈ సందర్భంగా నూతన కార్యవర్గం కోరారు.

కార్యక్రమంలో సలహాదారుడు భాస్కర్‌రావు, ఉపాధ్యక్షుడు గౌతమ్, కోశాధికారి ఎలిషా, కార్యవర్గ సభ్యులు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు 1200 దరఖాస్తులు స్వీకరణ

**- తహశీల్దార్ జె.రమేష్‌బాబు**



దేవరాపల్లి : గత నెల 15న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతు భరోసా పథకం వర్తించని రైతుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్పందన ద్వారా అధికారులు 1200 దరఖాస్తులను స్వీకరించారు. వివిధ కారణాల వలన రైతు భరోసా అందని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి లోపాలను సరి చేశారు. మండల స్థాయిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం 10 కౌంటర్లు ఏర్పాటు చేసి ఆయా గ్రామాల వీఆర్వోల కు రైతులు దరఖాస్తులు అందజేశారు. ఉదయం 9 గంటలకే ప్రత్యేక స్పందన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ స్పందనకు మండలం లోని అన్ని గ్రామాల నుంచి రైతులు రైతు భరోసా వర్తింప చేసుకోవడం కోసం రైతులు బారులు తీరారు. రైతుల నుంచి దరఖాస్తులను సాయంత్రం నాలుగు గంటల వరకు తీసుకున్నారు. ఈ స్పందనలో 1200 వందల దరఖాస్తులు రాగా అందులో అత్యధికంగా ఆధార్ రాంగ్ సీడింగ్, చనిపోయినవారి పేర్లతో పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న సమస్యలు ఉన్నాయని తహశీల్దార్ జె. రమేష్ బాబు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు వాటిని సరిచేసి రైతు భరోసా పథకం వర్తింపు చేసేలా జాబితాలను తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. సంధ్య, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్ వివిధ శాఖల బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు

# 12న పెదయాతపాలెంలో లక్ష దీపార్చన



సబ్బవరం : మండలంలోని ఆరిపాక పంచాయితీ పరిధిలో గల పెదయాతపాలెం ధర్మకోనేరులో కొలువై ఉన్న శ్రీ గౌరీపరమేశ్వరుల ద్వాదశ జ్యోతిర్లింగాల వద్ద ఈ నెల 12న కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా లక్ష దీపార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త శరగడం శంకరరావు తెలిపారు. కార్తీక సోమవారాల్లో ప్రత్యేక పూజలందుకుంటున్న ఇక్కడ ద్వాదశ జ్యోతిర్లింగాల నిత్య పూజా కార్యక్రమాలతో పాటు భక్తులు ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆ రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే దీపార్చనలో పాల్గొని గౌరీ పరమేశ్వరుల కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హిందూ స్మశానవాటికలో ఘనంగా నిర్వహించిన అంత్యక్రియలు

- అశ్రునయనాలతో సూర్యనారాయణ అంతిమయాత్ర - వేలాదిగా తరలివచ్చిన ప్రజానికం
- శ్రద్ధాంజలి ఘటించిన మాజీ సిఎం రంగసామి, మంత్రి కందసామి, ఎంపీ వైద్యలింగం, స్పీకర్ శివకొలిందు





యానాం : పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు తండ్రి సూర్యనారాయణ(85) అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య శుక్రవారం స్థానిక బైడల్లాకు సమీపంలోని హిందూ శ్మశానవాటికలో ఘనంగా నిర్వ హించారు. గురువారం రాత్రి అపోలో ఆసుపత్రిలో మృతి చెందిన సూర్యనారాయణ భౌతిక కాయాన్ని ముందుగా ఆయన స్వగ్రామం దరియాలతిప్పకు తరలించి అనంతరం శుక్రవారం ఉదయం ఎర్రాగార్డెన్లోని మంత్రి మల్లాడి కృష్ణారావు గృహం వద్దకు ప్రజల సందర్శనార్థం తరలించారు. ఈ సందర్భంగా ఉదయమే పుదుచ్చేరినుంచి వచ్చిన మాజీ సిఎం రంగసామి, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్లు సూర్యనారాయణ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.

అదేవిధంగా సాయంత్రం పుదుచ్చేరి నుంచి ఆలస్యంగా వచ్చిన పార్లమెంట్ సభ్యుడు వి వైద్యలింగంపుదుచ్చేరి సంక్షేమమంత్రి కందసామి తదితరులు శ్మశానవాటిక వద్ద ఆయన భౌతికకాయానికి కడసారి నివాళులర్పించారు.

## పర్యావరణాన్ని కాపాడేందుకు

# ప్రతి ఒక్కరు గుడ్డ సంచులనే వాడాలి



మాధవధార : పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు గుడ్డ సంచులనే వాడాలని జోన్-4 జోనల్ కమిషనర్ పొందూరు సింహ చలం అన్నారు. శనివారం మాధవ ధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యంలో ప్రజలు పర్యావరణాన్ని కాపాడాలని స్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సనపల సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు రైల్వే టిటిఇ సనపల శ్రీకాంత్ ఆర్థిక సహాయంతో గుడ్డ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మాధవ యువజన సమాజం అవరణలో ఈ ర్యాలీని జెండ ఊపి సింహచలం ప్రారంభించారు. ఈ ర్యాలీ మురళీనగర్, తెన్నేటినగర్, కళింగనగర్ తదితర ప్రాంతాల్లో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణంపై అవగాహన ర్యాలీని నిర్వహించిన మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యన్ని తేవడం ఎంతో అభినందిల్సిన విషయమని అన్నారు. ప్రజలు గుడ్డ సంచులనే వాడలని సూచించారు. ఇతర సంచుల వాడకం వలన కలిగే నష్టలను వివరించారు. ఈ కార్యక్రమంలో మురళీనగర్ రెసిడెన్షీయల్ వెల్ఫేర్ అసోషియేసన్ ఉపాధ్యాక్షులు సనపల వర్రపసాద్, పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్ సనపల బంగారు రాజు, శానిటరీ సూపర్వైజర్ ఎస్ఎన్. కిషోర్ కుమార్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోషియేసన్ అధ్యక్ష, కార్యదర్శి నంబాళ్ళ ఈశ్వరరావు, సనపల శ్రీకాంత్., కోశాధికారి గొల్లపల్లి లక్ష్మణరావు, అన్నెపు తారక రవికుమార్, సనపల వెంకటరావు, తమ్మినేని వెంకటేష్ కో అప్టెడ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవధారలో గల గాయత్రి విద్యామందిర్, మురళీ మాధవ విద్యాలయం, లత మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ప్లే కార్డులతో పర్యావణాన్ని ప్రజలు కాపాడాలని నినాదాలు చేశారు.

# నిరాశ్రయులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



నాతవరం : నాతవరం మండలంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యూజెఎఫ్) నర్సీపట్నం ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో గుడివాడ చిన్నబ్బాయికి చెందిన ఇల్లు కాలిపోవడంతో సర్వం కోల్పోయిన కుటుంబానికి నాతవరం మండలంకు చెందిన ఏపిడబ్ల్యూజెఎఫ్ ప్రింట్ మీడియా పాత్రికేయులు శనివారం 25 కేజీలు బియ్యం, నెల రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులు, బట్టలు సమకూర్చారు. వీటిని నాతవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాతవరం మండలం పిఎసిఎస్ అధ్యక్షులు కరకరాజు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో నాతవరం మండలం ఏపిడబ్ల్యూజెఎఫ్ విలేకరులు, స్థానికులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ప్రత్యేక స్పందన కార్యక్రమంకు విశేష స్పందన

నాతవరం : రైతు భరోసా ప్రత్యేక స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తహశీల్దార్ జె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ రైతు భరోసా కార్యక్రమాన్ని శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రైతు భరోసా ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. 12 కౌంటర్ల ఏర్పాటు చేసిన వచ్చిన రైతు భరోసా కోసం అప్లోడ్ చేస్తున్నామని చెప్పారు. సాయంత్రం ఎంత సమయమైనా రైతులందరికి రైతు భరోసా పథకం నగదు పడే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.



# జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు నగర యువకుడు



మధురవాడ : కఠోర సాధన కృషి పట్టుదలతో ఏదైనా సాధించ గలమని నిరూపించాడు ఓ యువకిశోరం జాతీయ స్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికై తన సత్త చాటాడు, వివరాల్లోకెళితే భారతీయ పాఠశాల క్రీడా సమాఖ్య ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయ బాస్కెట్బాల్ పోటీలకు విశాఖ నగర క్రీడ కారుడు కార్తికేయ గణపతి నాయుడు ఎంపికయ్యారు. ఎఫ్ ఐ ఐ టీ, జె ఈ ఈ ద్వారకా నగర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కుమిలి కార్తికేయ గణపతి నాయుడు అండర్ 17 కేటగిరీలో ఇటీవల కృష్ణాజిల్లా నూజివీడు లో ఈనెల 6వ తేదీన జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి ఢిల్లీ జాతీయ పోటీలకు ఎంపికైన ఒకే ఒక్క క్రీడాకారుడిగా నిలిచాడు. జిల్లా బాస్కెట్బాల్ సంఘం అధ్యక్షులు, జిల్లా ది ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు టి ఎస్ ఆర్ ప్రసాద్ పర్యవేక్షణలో కోచ్ సిహెచ్ రామయ్య శిక్షణలో ఆరి తేరి ఉత్తమ క్రీడాకారుడిగా కార్తికేయ గణపతినాయుడు పలువురి అభినందించారు. అలాగే మాలతాంబ విద్యాసంస్థల ప్రతినిధి ఎన్ఐ ఎఫ్ఎస్ డైరెక్టర్ సునీల్ మహంతి తదితరులు కార్తీక్ నాయుడును ప్రశంసించారు.

జాతీయస్థాయిలో కూడా రాణించి విశాఖ జిల్లా కీర్తి దేశం నలు మూలల చాటాలని వారు ఆకాంక్షించారు.

# రాష్ట్రాల్లో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి



విశాఖసిటీ : రాష్ట్రాల్లో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుతూ రాష్ట్ర వైయస్సా ర్సీపి ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శి పెనుమెత్స శ్రీనివాసురాజు ఆధ్వ ర్యంలో విశాఖపట్నం జిల్లా చిన ముషిడివాడ, శ్రమశక్తినగర్ కాలనీలో ఉన్న శివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండా లని ఆకాంక్షిస్తూ శ్రీనివాసరాజు కుటుంబ సభ్యులు హనుమాన్ వ్రతము. పరమ శివునికి రుద్రాభిషేకం, ప్రత్యేక యాగాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత వర్షాలు అధికంగా కుర వడం. ఎంతో శుభ పరిణామం అన్నారు. దీంతో పాటు ప్రజలకు. హనుమాన్. పరమశివుని కృప ఉండాలని కోరుతూ దేవాలయాల్లో ప్రజల కోసం ఈ పూజలు జరుపుతున్నామన్నారు.

# జాబ్‌మేళాల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

**నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్**




నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ అన్నారు. శనివారం నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉద్యోగ కల్పనలో భాగంగా స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అధికంగా బాగా చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారన్నారు. ఈ ప్రాంతాల్లో ఎటు వంటి కంపెనీలు లేకపోవడంతో నిరుద్యోగులుగా మిగిలిపోతు న్నారన్నారు. 9కంపెనీల హెచ్ఆర్‌లు వచ్చారని, త్వరలో మరో 20 కంపెనీలతో ఇదే ప్రాంతంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. దీనిపై రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో స్వయంగా మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం కళాశాల సిబ్బంది ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ క్యాంపులో దివీస్ లాబోరేటరీస్, సియాంక్ ఫార్మా, సినెర్జిస్ కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎనన్తి లాబ్స్ తదితర కంపెనీల నుంచి హెచ్ఆర్‌లు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి టి.చాముండేశ్వరరావు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ తమరాన అప్పలనాయుడు, కళాశాల కరస్పాండెంట్ కె.సతీష్, అధ్యాపకులు, సిబ్బంది,నిరుద్యోగులు పాల్గొన్నారు.

# టైటష్‌ను అభినందించిన ప్రభుత్వ విప్ బూడి



దేవరాపల్లి : న్యూఢిల్లీలోని ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ జాతీయ సదస్సులో గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న రెవ. బిషప్ జి. టైటష్ ను ప్రభుత్వ విప్ మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావులు అభినందించారు. చిన్న వయసులోనే పలు సంక్షేమ, సేవా కార్యక్రమాలు నిర్వహించి. అరుదైన అవకాశాలు అందిపుచ్చుకున్న టైటష్ దినదినాభివృద్ధి చెంది మైనారిటీలకు, ఆదివాసీలకు, బడుగు, బలహీన వర్గాలకు, అనేక సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

అదేవిధంగా స్థానిక ఎస్ఐ పి. నరసింహ మూర్తి, మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. రవీంద్ర బాబు, సహాయక కార్యకర్త వాలెటి నాగరాజు, అల్లు సత్యమూర్తి, తో పాటు కాశీపురం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు పలువురు అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కిలపర్తి సొంత నిధులతో కాలిబాట పనులు

**- హర్షం వెలబుచ్చిన గ్రామస్తులు**



దేవరాపల్లి : దేవరాపల్లి సమీపంలోని శారదా నదికి ఆనుకొని ఉన్న స్మశాన వాటిక కు వెళ్లే కాలిబాట విరిగిపడింది గత పది రోజుల క్రితం భారీ వర్షాల కారణంగా ఈ కాలిబాట వరదలకు కొట్టుకుపోయింది. దీంతో గ్రామస్తులు ఎవరైనా కాలం చేస్తే స్మశానవాటిక ను వినియోగించడంలో చాలా అవస్థలు పడిన సంగతి అందరికీ తెలిసిందే ప్రస్తుతం శారదా నది ప్రవాహం తగ్గిపోవడంతో మాజీ ఎంపీపీ వైఎస్ఆర్సిపి నాయకులు కిలపర్తి భాస్కరరావు సొంత నిధులతో కాలిబాట (రహదారి) పనులును శనివారం చేపట్టారు. సకాలంలో స్పందించి కాలిబాటలు మెరుగుపరచడంలో గ్రామస్తులు కిలపర్తి ఔదర్యాన్ని మెచ్చుకొని హర్షం వెలిబుచ్చారు. దీనివలన శారదా నది అవతల ఉన్న కళలకు స్మశానవాటిక కు రహదారి ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కన్నుల పండుగగా ఎడ్ల బండి పోటీలు

భీమునిపట్నం: శనివారం భీమిలి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు మినీ స్టేడియంలో జరిగిన ఎడ్లబండి పోటీలు కన్నుల పండుగగా జరిగాయి. రాష్ట్రంలో రైతు ప్రభుత్వం ఉందని, రైతులకు భరోసా కలిగించే విధంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగుతోందని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం భీమిలి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు మినీ స్టేడియంలో జరిగిన ఎడ్లబండి పోటీలు జెండా ఊపి ఆయన ప్రారంభించారు. మొదటిసారిగా జరిగిన ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. జిల్లాలో గల వివిధ ప్రాంతాల నుంచి 25 ఎడ్ల బండ్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. భారీ ఎత్తున ప్రేక్షకులు తరలివచ్చిన ఈ పోటీలు ఆద్యంతం ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తూ వొళ్ళు గగుర్పొడిచే విధంగా రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలలో అభయ ఆంజనేయస్వామి , సింహాద్రిపురం మొదటి స్థానంలోనూ, మరిడిమాంబ కూంద్రా, 2వస్థానం, నంబారు ఆనంద్ , ఎం కొత్తపల్లి 3వ స్థానము గెలుచుకున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి భీమిలి ఉత్సవ్ ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. మంత్రి అవంతి శ్రీనివాసరావు ఎప్పటికప్పుడు అధికారులతో మరియు ఉత్సవ కమిటీల తో పర్యవేక్షిస్తున్నారు. అంతే కాకుండా అన్ని పార్టీ లను మరియు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్లడంతో ఈ సారి భీమిలి లో పండగ వాతావరణం నెలకొంది. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ సారి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అధికారులు మరియు పార్టీ నాయకులు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని జాగ్రత్తలు



తీసుకుంటున్నారు. .మొదటి విజేతకు రూ.20,000 శ్రీ. అభయాంజనేయ స్వామి %--% సింహాద్రిపురం, రెండవ విజేతకు రూ.18,000. మరిడిమాంబ %--% కుంద్రం, మూడవ విజేత రూ.14,000 నంబారు ఆనంద్ %--% ఎం.కొత్తపల్లి, నాలుగవ విజేత 10,000 ముమ్మిన రామక ృష్ణ %--% నరసయ్యపేట, ఐదవ విజేత 8,000 కోయిలాడ మోహనరావు - కే.జె.పురం, ఆరవ విజేత 6,000 అద్దేపల్లి అనిల్ కుమార్ %--% చుక్క పల్లి విజేతలుగా నిలిచారు. రవాణ ఖర్చులు ఒక్కో వ్యక్తికి రూ.2,000 అందజేశారు మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి భీమిలి ఉత్సవ్ ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. మంత్రి అవంతి శ్రీనివాసరావు ఎప్పటికప్పుడు అధికారులతో మరియు ఉత్సవ కమిటీల తో పర్యవేక్షిస్తున్నారు. అంతే కాకుండా అన్ని పార్టీ లను మరియు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్లడంతో ఈ సారి భీమిలి లో పండగ వాతావరణం నెలకొంది. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ సారి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అధికారులు మరియు పార్టీ నాయకులు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే భీమిలీ బీచ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రసిద్ధి చెందిన దేవాలయ నమూనాలు మరియు వివిధ శాఖలకు చెందిన స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ఘనంగా భీమిలి ఉత్సవ్



భీమునిపట్నం: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడా శాఖ మంత్రివర్యులు .ముత్తంశెట్టి.శ్రీనివాస రావు భీమిలి ఉత్సవాలలో బాగంగా ఎండోమెంట్ మినిస్టర్ వేలంపల్లి శ్రీనివాస రావు ముఖ్య అతిదిగా హాజరై దేవాలయాల నమూనాలు, ఫిష్ ఆక్వేరియం లను మంత్రి చేతులమీదుగా ప్రారం భించారు. అలాగే అగ్రికల్చర్ మినిస్టర్ కురసాల కన్నబాబు తగరపువలసలో ఏర్పాటు చేసిన స్టాల్లు ని ప్రారం భించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిధులు వేలంపల్లి శ్రీనివాస రావు , కన్నా బాబు , ధర్మాన కృష్ణ దాస్ , పాయకరావు పేట ఎం.ఎల్.ఎ గొల్ల బాబు , నెల్లిమర్ల ఎం.ఎల్.ఎ మరుకొండ అప్పల నాయుడు , గజపతి నగరం ఎం.ఎల్.ఎ బొత్స అప్పలనర్సయ్య , కొలగట్ల వీరబద్ర స్వామి విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ , వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందు గా భీమిలి ఉత్సవాలను బెలూన్ వదిలి ప్రారంభించారు. అలాగే తగరపు వలస లో కూడా ప్రారంభించారు.ఇందులో విశాఖ , అనకాపల్లి ఎంపి.లు ఎం వి వి సత్యనారాయణ,సత్యవతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాట్ల పెద్ద బాబు , చెల్లూరి పైడప్పడు, బంగారు నాయుడు, మాజీ ఎం.పి.పి గాడు వెంకటప్పడు, సుంకర గిరి బాబు, కోరాడ లక్ష్మణ్, కోరాడ వెంకట రావు , బంక సత్యం, మణి శంకర్ నాయుడు, కరుణాకర్ రెడ్డి, జీరు వెంకట రెడ్డి, జగ్గుపిల్లి ప్రసాద్, అల్లిపిల్లి నరసింగ రావు, ఎం.పి.పి. వెంకట రావు గారు, బంక సత్యం, పోతిన శ్రీనివాస రావు గారు, కరుణాకర్ రెడ్డి ,వెంకటప్పుడు, వాసు రాజు , బంగారు నాయుడు, చెల్లూరి పైడప్పడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వరంలో శాంతి ప్రయాణం అనే అంశంపై పెయింటింగ్ పోటీలు



యానాం : లయన్స్ క్లబ్ ఆఫ్ యానాం వారు స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లకు చెందిన 11 నుండి 13 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు ' ప్రపంచ శాంతి ప్రయాణం' అనే అంశంపై పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించగా, 120 మంది ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుతమైన శాంతి సందేశాత్మక చిత్రాలు చిత్రించారు. యానాం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 'ప్రపంచ శాంతి ప్రయాణం' అనే అంశంపై పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించగా, స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో అండర్ 14 విద్యార్థులు 120 మంది ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుతమైన శాంతి సందే శాత్మక చిత్రాలు చిత్రించారు. లయన్ అధ్యక్షుడు వంకాయల నరేంద్ర అధ్యక్షత లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాధ్ ముఖ్య అతిధిగా హాజరై ఇటువంటి పోటీలవల్ల పిల్లలలో శాంతి, సామరస్యతల పట్ల చక్కని అవగాహన కలుగుతుందని చెబుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ పడాల గోపాలం, సీనియర్ సభ్యులు ల. చిక్కాల నరసింహ మూర్తి, ల.కంచర్ల లక్ష్మీనారాయణ, ల.కాపగంటి ఉమా శంకర్, నరహరశెట్టి వీరబాబు, ల.కంచర్ల పెదబాబు, ల.కంచర్ల రామలింగేశ్వర వీర్రాజు, రమణ శర్మ, ముమ్మిడి చిన్నారి తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న కార్నివాల్



భీమునిపట్నం:ఘనంగా కార్నివాల్ తో ప్రారంభం అయిన భీమిలీ ఉత్సవ్. శనివారం సాయంత్రం భీమిలీ ఉత్సవ్ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాసరావు జెండా ఊపి కార్నివాల్ ప్రారంభించారు.
ఈ కార్నివాల్ కృష్ణా కొలనీ దరిలో యోగాశ్రమం నుండి ప్రారంభం అయి బీచ్ వద్ద గల సభా స్థలి వరకు సాగింది. ఇందులో పలు పాఠశాలల మరియు కాలేజ్ విద్యార్థులు వివిధ వేషధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి. వీరితో పాటుగా మన సంస్కృతి ఉట్టిపడేలా వివిధ రకాల నృత్యాలతో , మేళతాళాలు పులి వేషాలు, సాము గరిడీలు, బిందెల నృత్యం, చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# ఘనంగా కృతజ్ఞతార్పణల పండుగ



భీమునిపట్నం: భీమిలి ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో కృతజ్ఞతార్పణల పండుగను క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రభువు తన కృపలో గత సంవత్సర మంతా క్షేమంగా ఉంచినందుకు ప్రతిఫలంగా ఈ కానుకల పండుగను ప్రతీ ఏటా జరుపుకుంటారు. ఈ సందర్భంగా భక్తులు తమకు పండిన పంటలో కొంత భాగాన్ని ప్రభువు సన్నిధిలో సమర్పిస్తారు. అంతే కాకుండా గడచిన కాల మంతా దేవుడు తమకు చేసిన మేలు లకు ప్రతిగా ప్రత్యేక కానుకలను సమర్పించి క్రైస్తవులు తమ విశ్వాసాన్ని చాటుకుంటారు. ఈ నేపథ్యంలో భీమిలి లోని అతి పురాతనమైన ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో కృతజ్ఞతార్పణల పండుగను ఘనంగా నిర్వహించారు.
ప్రతీ ఏటా కోత కాల సమయ మైన రెండవ వారం ఈ పడగ జరుపుకోవడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని నిర్వాహకులు చెబుతున్నారు. మందిరాన్ని పలురకాల కూరగాయలు, అరటి గెలలతో....వరి కంకెలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# రైతు భరోసాపై స్పందనకు పోటెత్తిన రైతులు



పరవాడ:పరవాడ మండలతాహసిల్దార్ కార్యలయంలో శనివారము వ్యవసాయ అదికారణి చంద్రావతి కార్యాలయంలో రైతు భరోసా కార్యక్రమం నిర్వహించారు.
ఈకార్యక్రమం ముఖ్య అతిథిగా స్దానిక తహశీల్దార్ పోన్నాడ ´వెంకటలక్ష్మి నరిశింహగంగాధర్ రావు హజరైన్నారు. రైతుభరోసా అందక ఇబ్బందులుపడతున్న వారివద్దనుండి పట్టాదారుపాస్ పుస్తకము, 1బి,అదార్ లింక్ ,బ్యాంకింగ్ పత్రాలును తహశీల్దార్ కు అందజేసారు.పంట సహాయం కొరకు స్పందన కార్యక్రమంలో మండలంలో రైతులు 11080 మందిదరఖాస్తు చేసు కున్నారు.అందులో 5700మంది లబ్ది పొందారు. అలాగే 870 ఖాతాదారులకు ఇన్కమ్ టాక్స్ జిఎస్టి ఉన్నవారువీరికివర్తించదు అని తెలిపారు. 4085 మంది ప్రస్తుతం పెండింగ్ లో ఉన్నవారు.540 మందికిఆధార్ కార్డ్ లింకింగ్ బ్యాంకు లింకింగ్ సరిగ్గా లేనందువలన పెండింగ్లో ఉన్నాయిఅని తెలిపారు.ఈకార్యక్రమంలో డిటివరహలురావు,అర్ ఐలు సత్తిబాబు, రామారావు,వ్యవసాయ సిబ్బంది,విఅర్వోలు తథితర్లు పోల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు





అమలాపురం : అమలాపురం మండలంలోని సమనస గ్రామంలో గల మహాత్మా జ్యోతిభాపూలే ఆంధ్రప్రదేశ్ బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు 10/10 సాధించిన ఎన్. నవీన్ కుమార్, ఎమ్. నితీష్ కుమార్‌లు ప్రతిభా పురస్కారాలకు ఎంపికైనారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా సోమవారం కాకినాడలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మరియు జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డిల చేతుల మీదుగా తమ పాఠశాల విద్యార్థులు ఈ ప్రతిభా పురస్కారాలు అందుకోనున్నట్లు సమనస గురుకుల పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఎన్. ప్రతాప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థులను ఎంజెపిఎపి బిసి డబ్ల్యూఆర్ఇఐ సొసైటీ సెక్రెటరీ ఎ. కృష్ణమోహన్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ టి. పెద్దబ్బాయి, డిప్యూటీ వార్డెన్ ఎన్. అరుణ కుమారి మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు అభినందించారు.



# విఒఎ అర్ధాంతర తొలగింపును రద్దు చేయాలి

## ఎమ్మెల్యే గణేష్ ఇంటి ముందు రెండో రోజు కొనసాగిన ఆందోళన

## ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతా: ఎమ్మెల్యే గణేష్ హామీ

నర్సీపట్నం: విఒఎ అర్ధాంతర తొలగింపును రద్దు చేయాలని రెండవ రోజు నర్సీపట్నం నియోజకవర్గ విఒఎలు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఇంటి ముందు శనివారం ఆందోళన చేపట్టారు.

దీంతో ఎమ్మెల్యేకు విఒఎలు సమస్యలను వినతిపత్రం అందజేశారు. విఒఎ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం విఒఎల పరిష్కారానికి తక్షణమే కృషి చేయాలని తొలగింపు జారీ చేసిన సర్క్యూలర్‌ని రద్దు చేసి విఒఎలు ఇచ్చిన రూ.10వేల హామీని అమలు చేసి ఎటువంటి కక్ష సాధింపు చర్యలు లేకుండా చూడాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ విఒఎల అక్రమ తొలగింపు సర్క్యూలర్ రద్దుపై ప్రభుత్వ దృష్టిలో పెడతానని, స్థానికంగా తొలగింపులకు గురికాకుండా నాలుగు మండలాల ఎపిఎంతో మాట్లాడి విఒఎలకు ఎటువంటి సమస్య రాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం క్లస్టర్ బాధ్యులు జి.త్రినాధ్, వేములతల్లి, మణి, వెంకటలక్ష్మి, ఎస్.కుమారి, సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి, అడిగర్ల రాజు పాల్గొన్నారు.

# ఘనంగా గీతం 'వర్సిటి 10వ స్నాతకోత్సవం





( మొదటి పేజీ తరువాయి )

సాంకేతిక విద్యారంగం ప్రగతికి ఎఐసిటిఇ తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యఅతిధి ప్రొఫెసర్ అనిల్. డి. సహస్రాబుదేకు గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు గీతం విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సైన్స్) ను అందజేశారు. స్నాతకోత్సవంలో భాగంగా తెలుగు సాహితీ వికాసానికి కృషి చేస్తున్న ప్రముఖ తెలుగు కధారచయిత కాళీపట్నం రామారావుకు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డిలిట్)ను, ప్రముఖ రక్షణ రంగ పరిశోధన శాస్త్రవేత్త ఇస్రో ఛైర్ ప్రొఫెసర్ డాక్టర్ వి.భుజంగరావుకు మరియు ఉచిత పోలియో శస్త్రచికిత్స ద్వారా సేవలు అందిస్తున్న ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ ఎస్.వి.ఆదినారాయణరావు లకు డాక్టర్ ఆఫ్ సైన్స్ (డిఎస్సీ) గౌరవ డాక్టరేట్‌లను గీతం ఛాన్సలర్ అందజేశారు.

గాంధీ మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయం పలు కోర్సులకు రూపకల్పన చేస్తోందని గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు పేర్కొన్నారు. గాంధీ మార్గం భవిష్యతరాలకు ఆచరణ యోగ్యమైనదని, సమాజంలో శాంతి స్థాపనకు అనువైనదని పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ విశ్వవిద్యాలయం వార్షిక నివేదికను సమర్పించారు. విశ్వవిదాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకింగ్ దిశగా నడిపించడానికి విజన్- 2025 డాక్యుమెంటును రూపొందిచినట్లు వైస్-ఛాన్సలర్ వెల్లడించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి 2018-19 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బిబిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 2000 మంది పట్టభద్రులకు, స్నాతకోత్తర డిగ్రీలను, బంగారు పతకాలను ఛాన్సలర్ అందజేశారు. రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ అంజలి ఝా, బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ టి.శేఖర్‌లు అత్యుత్తమ పరిశోధకులుగా అవార్డు అందుకున్నారు.

ఈ ఏడాది గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నుంచి వివిధ విభాగాలలో పరిశోధనలు పూర్తి చేసిన 79 మంది రీసెర్చి స్కాలర్లు పిహెచ్‌డి అవార్డును అందుకున్నారు. అత్యుత్తమ సిద్ధాంత వ్యాసం సమర్పించినందకు గాను ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్ధి డాక్టర్ మహ్మద్ ఎ.అహ్మద్ అవార్డు అందుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ర్యాంకులో నిలిచిన 26 మంది విద్యార్థులకు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి పేరిట బంగారు పతకాలను అందజేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ పేరిట అత్యుత్తమ విద్యార్ధికి అందించే బంగారు పతకాన్ని విపుల్‌సింగ్‌కు అందజేశారు.

కార్యక్రమంలో గీతం అధ్యక్షులు ఎమ్.శ్రీభరత్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు,ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ కె.శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌లు, డైరక్టర్లు పాల్గొన్నారు.

శతాబ్ధాల నాటి స్నాతకోత్సవ వస్త్రధారణకు వీడ్కోలు: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన స్నాతకోత్సవంలో విద్యార్థులు తెల్లటి కుర్తా, పైజమా తో హజరు కావడం విశేషం. అలాగే స్నాతకోత్సవంలో శతాబ్ధాల నాటి స్నాతకోత్సవ వస్త్రధారణకు విడ్కోలు పలికి వాటిస్థానే విద్యార్ధులకు 2000లకు పైగా ఖాధీతో రూపొందిన కండువాలను అందజేశారు. వీటితో పాటు మహత్మా గాంధీ అటోబయోగ్రఫీ గ్రంధాన్ని స్నాతకోత్సవ డిగ్రీలతో పాటు విద్యార్ధులు అందుకున్నారు.











## దేశంలో సాంకేతిక విద్య ఉన్నతికి 2700 కోర్సులు రూపకల్పన

### గీతం స్నాతకోత్సవంలో ఎఐసిటిఇ ఛైర్మన్ వెల్లడి







విశాఖపట్నం : దేశంలోని సాంకేతిక విద్యను పటిష్ఠం చేయడంలో భాగంగా అఖిలభారత సాంకేతిక విద్యా మండలి (ఎఐసిటిఇ) 2700 కోర్సులను రూపొందించిందని ఎఐసిటిఇ ఛైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి.సహస్రాబుది తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 10వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా హజరైన ఆయన పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎమ్‌హెచ్‌ఆర్‌డి) సహకారంలో ఎఐసిటిఇ మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను (మూక్) అందుబాటులోకి తెచ్చిందని, వీటిని దేశంలో లబ్ధ ప్రతిష్ఠులైన ప్రొఫెసర్లు ఎంతో మేధోమధనంతో తయారు చేశారని ఆయన పేర్కొన్నారు. దేశంలో సాంకేతిక విద్యను అభ్యసించే విద్యార్థులు తేలికగా మొబైల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌ల ద్వారా ఉచితంగా ఈ కోర్సులను డౌన్‌లోడు చేసుకుని ప్రయోజనం పొందవచ్చునన్నారు. 2017 సంవత్సరంలో ఎఐసిటిఇ నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్, సింగపూర్ ఇండియా హ్యాక్‌థాన్‌లు విజయవంతం అయ్యాయని దీనితో త్వరలో ఏసియాన్ మరియు బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కో-ఆపరేషన్ (బైమ్‌స్టెక్) హ్యాక్‌థాన్ నిర్వహణకు సిద్ధమవుతున్నామని తెలిపారు. దేశంలోని ఉన్నత విద్యా సంస్థలు ప్రపంచ శ్రేణి పట్టభద్రులను తయారుచేసే సంస్థలుగా మార్పు చెందాలని, దీనికి విద్యార్ధులతో పాటు సమానంగా అద్యాపకులు నిరంతరం అద్యయనం చేస్తూ ఉండాలన్నారు. బోధన, పరిశోధనలతో పాటు నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక వేత్తలుగా విద్యార్ధులను తీర్చిదిద్దడానికి విశ్వవిద్యాలయాలు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఇంజనీరింగ్ విద్యార్ధులు జీవశాస్త్రాలను, భౌతిక శాస్త్ర విద్యార్ధులు తత్వశాస్త్రాన్ని, వైద్యవిద్యార్ధులు మానసిక శాస్త్రాన్ని, న్యాయశాస్త్ర విద్యార్ధులు సామాజిక శాస్త్రాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా కొత్త ఆవిష్కరణలకు సాద్యపడగలదన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశ్రమలతో సంబంధలను పెంచుకోవడం ద్వారా పారిశ్రామిక అవసరాలక తగ్గిన విధంగా సిలబస్ మార్పులు, కోర్సులు రూపకల్పన జరుగుతుందన్నారు. మేక్ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్మార్ట్ సిటీల ప్రకటన ద్వారా దేశంలోని సాంకేతిక విద్యను అభ్యసించే యువతకు విస్తృతమైన అవకాశాలు ఎదురుచూస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముఖ్యఅతిధి ప్రొఫెసర్ అనిల్.డి.సహస్రాబుదేకు గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు గీతం విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సైన్స్) ను అందజేశారు. స్నాతకోత్సవంలో భాగంగా తెలుగు సాహితీ వికాసానికి కృషి చేస్తున్న ప్రముఖ తెలుగు కధారచయిత కాళీపట్నం రామారావుకు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డిలిట్)ను, ప్రముఖ రక్షణ రంగ పరిశోధన శాస్త్రవేత్త ఇస్రో ఛైర్ ప్రొఫెసర్ డాక్టర్ వి.భుజంగరావుకు మరియు ఉచిత పోలియో శస్త్రచికిత్స ద్వారా సేవలు అందిస్తున్న ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ ఎస్.వి.ఆదినారాయణరావు లకు డాక్టర్ ఆఫ్ సైన్స్ (డిఎస్సీ) గౌరవ డాక్టరేట్‌లను గీతం ఛాన్సలర్ అందజేశారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ వార్షిక నివేధికను సమర్పించారు.

కార్యక్రమంలో గీతం అధ్యక్షులు ఎమ్.శ్రీభరత్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు,ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ కె.శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌లు, డైరక్టర్లు పాల్గొన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి 2018-19 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బిబిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 2000 మంది పట్టభద్రులకు, స్నాతకోత్తర డిగ్రీలను, బంగారు పతకాలను ఛాన్సలర్ అందజేశారు. స్నాతకోత్సవంలో విద్యార్ధులు తెల్లటి కుర్తా, పైజమా తో హజరు కావడం విశేషం. అలాగే స్నాతకోత్సవంలో శతాబ్ధాల నాటి స్నాతకోత్సవ వస్త్రధారణకు విడ్కోలు పలికి వాటిస్థానే విద్యార్ధులకు 2000 లకు పైగా ఖాధీతో రూపొందిన కండువాలను అందజేశారు. వీటితో పాటు మహత్మా గాంధీ అటోబయోగ్రఫీ గ్రంధాన్ని స్నాతకోత్సవ డిగ్రీలతో పాటు విద్యార్ధులు అందుకున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com